ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

ఆదివారం 18, జనవరి 2026 16 పేజీలు







# మున్సిపోల్స్‌కు.. రెఢీ




రిజర్వేషన్లు ఖరారు చేసిన అధికారులు...

వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వరావుపేట జనరల్ మహిళకు, కల్లూరు, కొత్తగూడెంలు ఎస్టీ జనరల్ ఏదులాపురం ఎస్సీ మహిళ,ఇల్లందు బీసీ మహిళకు ఖరారు..

రేపే నోటిఫి కేషన్?

**ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త :** తెలంగాణలో మరో ఎన్నికల సంగ్రామానికి ప్రభుత్వం తెరలేపింది... ఇప్పటికే సర్పంచ్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ప్రభుత్వం తాజాగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ఎన్నికలను నిర్వహించేందుకు సిద్ధమైంది.. ఎన్నికల ప్రక్రియల్లో భాగంగా శనివారం తెలంగాణ వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల చైర్మన్ రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. 2011 జనాభా లెక్కల ఆధారం గా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించగా, డెడికేటెడ్ కమి షన్ సిఫార్సుల ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. అదే విధంగా ఇదే పద్ధతిలో ఆయా జిల్లాల కలెక్టర్లు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో గల వార్డు రిజర్వేషన్లను చేసి వాటిని ప్రకటించారు. అవి కూడా వెల్లడి కావడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం కార్పొరేషన్ మినహా అన్ని మున్సిపాలిటీలలో రాజకీయం ఒకసారిగా వేడెక్కింది.

వార్డుల రిజర్వేషన్ వెల్లడైన వెంటనే కాంగ్రెస్, బిఆర్ఎస్ బిజెపి, పలు కమ్యూనిస్టు పార్టీలకు చెందిన నాయకులు ఆశావాహులు ఎన్నికల రంగంలోకి దిగారు.నిన్నటి వరకు ఆయా వార్డుల్లో పోటీ చేద్దామనుకొని పలు కార్యక్రమాలు చేపట్టి రిజర్వేషన్ తమకు అనుకూలంగా రాకపోవడంతో నిరుత్సాహపడినవారు కొందరు ఉండగా మరికొందరు రిజర్వేషన్ తమకు అనుకూలంగా రావడంతో ఆనంద డోలికల్లో మునుగుతున్నారు.. అనేకమంది ఆశావాహులు ఆయా పార్టీల అగ్ర నాయకులకు దగ్గర

2వ పేజీలో...



**ఖమ్మం జనవరి 17, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత ఉమ్మడి ఖమ్మం జిల్లాల పర్యటనలో భాగంగా నేడు ఖమ్మం పర్యటనకు రానున్నారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.ఈ పర్యటనలో భాగంగా మొత్తం రూ. 362 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

16 లో..

# నేడు ఖమ్మంకు.. సిఎం రాక

రూ. 362 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

సిపిఐ దశాబ్ది ఉత్సవాలకు హాజరుకానున్న సీఎం

సీఎం వెంట పలువురు మంత్రుల రాక

సీఎం పర్యటనకు భారీ భద్రత ఏర్పాట్లు

## ముఖ్యమంత్రి పర్యటనకు పోలీసుల భారీ భద్రత ఏర్పాట్లు

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. హెలిప్యాడ్, సీఎం కాన్వాయ్ రూట్, వీఐపీ పార్కింగ్ స్థలాలు, బారికేడ్లు తదితర భద్రతాపరమైన ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు.




2వ పేజీలో...

# ఎరుపెక్కిన ఖమ్మం

సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు ఖమ్మం ముస్తాబు

ఉత్సవాల్లో పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు

ఖమ్మానికి రానున్న సిపిఐ అగ్ర నాయకులు

వేలాదిగా తరలిరానున్న ప్రజలు






2వ పేజీలో...

**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగరం ఎరుపెక్కింది... ఎటువైపు చూసినా ఎర్రని జెండాలు, తోరణాలతో కళకళలాడుతున్నది... నగరవీధులన్నీ భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుల కటౌట్లతో, ఫ్లెక్సీలతో, హోర్డింగులతో నిండి పోయింది.. గత పది రోజుల నుండి సిపిఐ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న హంగామాతో శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు కొత్త ఊపు వచ్చింది.. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా

## ఏదులాపురం పీఠంపై.. దళిత రత్నం

మున్సిపాలిటీలోని వార్డులకు రిజర్వేషన్లు ఖరారు...

ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్సీ మహిళ

సర్వత్రా దళితుల హర్షం..

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2016లో జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచిన అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొన్ని గ్రామాలను కలిపి పెద్దతండా మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. కానీ రాజకీయ పరిణామాల అనంతరం పాలేరులో గెలిచిన కందాల ఉపేందర్‌రెడ్డి పెద్దతండా మున్సిపాలిటీ విలీనం చేస్తూ తిరిగి మరల గ్రామాలుగా మార్చారు. అప్పటి నుంచి నేటి వరకు రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికలు జరగలేదు. అంతే కాకుండా పదెండ్ల

2వ పేజీలో...

## కిలోమీటర్ రోడ్డు లేక దశాబ్దాలుగా... నరకం చూస్తున్నాం సీఎం సారూ...!

స్వాతంత్రం నాటినుండి నేటికీ అభివృద్ధికి అందనంత దూరంలో "పాతకాచారం" గ్రామం

ఉపముఖ్యమంత్రి నియోజకవర్గానికి అనుకొని ఉన్నా... అభివృద్ధికి అందనంత దూరంలోనే

**కొణిజర్ల, ప్రభాతవార్త :** దేశం అభివృద్ధి చెందాలంటే అందుకు మొదటి పునాది ఆచరణాత్మకమైన ఉన్నతమైన ఆలోచనలతే కార్య రూపాలుగా

## మున్సిపోల్స్‌కు రెడీ

### (మొదటి పేజీ తరువాయి..)

కావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో మున్సిపాలిటీలలో ఎన్నికల వాతా వరణం కనిపిస్తుంది. మరోవైపు అధికారులు చక చక ఎన్నికల పనులను ముమ్మరం చేస్తున్నారు..

**వార్డుల రిజర్వేషన్లు ఖరారు!!**

ఖమ్మం జిల్లాలో వైరా, సత్తుపల్లి, మధిర, ఏదులాపురం,కల్లూరు, మున్సిపాలిటీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీ తో పాటు కొత్తగూడెం కార్పొరేషన్ కు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈమెరకు అధికారులు రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఖమ్మం జిల్లాలోని ఎదులాపురం మున్సిపాలిటీ చైర్మన్ ఎస్సీ మహిళకు రిజర్వేషన్ కాగా వైరా జనరల్ మహిళ,మధిర జనరల్ మహిళ,సత్తుపల్లి జనరల్ మహిళ,కల్లూరు ఎస్టీ జనరల్ కు రిజర్వేషన్ అయ్యాయి. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్ ఎస్టీ జనరల్ కు రిజర్వేషన్ కాగా ఇల్లందు బీసీ మహిళ, అశ్వరావుపేట జనరల్ మహిళ కు రిజర్వేషన్ ఖరారైంది..వీటితోపాటు ఖమ్మం కార్పొరేషన్ మేయర్ కూడా జనరల్ మహిళకు రిజర్వేషన్ ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేసిన కలెక్టర్లు**

ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు లలోని వార్డులకు రిజర్వేషన్లు జిల్లా కలెక్ట ర్ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఖరారు చేశారు..వైరా మున్సిపాలిటీలో 20 వార్డులు, ఏదులాపురంలో 32, సత్తుపల్లిలో 23,మధిర లో 22,కల్లూరులో 20 వార్డులకు రిజర్వేషన్ ఖరారు చేయగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్ లో 60 వార్డులకు, ఇల్లందు మున్సిపాలిటీలో 24, అశ్వరావుపేట మున్సిపాలిటీలో 22 వార్డులకు జిల్లా కలెక్టర్ రిజర్వేషన్ ఖరారు చేశారు. ఎస్సీ ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేయగా బీసీలకు డెడికేషన్ కమిటీ సిఫార్సుల మేరకు రిజర్వేషన్లు ఖరారు చేశారు.

**రేపు నోటిఫికేషన్?**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనకు రానున్నారు.. అదేవిధంగా మేడారంలో జరిగే క్యాబినెట్ సమావేశానికి హాజరుకానున్నారు. అనంతరం సోమవారం మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ వెల్లడయ్యే అవకాశాలు ఉన్నట్లు అధికార,అనధికార వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఇప్పటికే మున్సిపాలిటీలలో ఓటర్ జాబితా ఫైనల్ కావడం, వార్డులు, చైర్మన్ స్థానాలు రిజర్వేషన్లు పూర్తి కావడం తో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశం ఉందని పలు రాజకీయ పార్టీల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పలువురు మంత్రులు వారి పరిధిలో ఉన్న మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు..రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన నియోజకవర్గ పరిధిలోని ఎదులాపురం మున్సిపాలిటీలో శనివారం రాత్రి కూడా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం చూస్తుంటే ఏ క్షణానైనా నోటిఫికేషన్ వెలడే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.. ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది కనుక ఎలాంటి అధికార కార్యక్రమాలు చేపట్టకూడదు కనుక ఎన్నికల నోటిఫికేషన కు ముందే అమాత్యులు అభివృద్ధి పనులను శంకుస్థాపనలు చేస్తూన్నారని ప్రజలు భావిస్తున్నారు.



## ఎరుపెక్కిన ఖమ్మం

### (మొదటి పేజీ తరువాయి..)

శతాబ్ది ఉత్సవాల లో భాగంగా పలు కార్యక్రమాలను చేపట్టిన ఆ పార్టీ ముగింపు ఉత్సవాలను ఖమ్మం లో నిర్వహించేందుకు నిర్ణయించి అందుకు తగిన ఏర్పాట్లను చేస్తుంది ..ఈ క్రమంలోనే ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ అండ్ బిజీఎనర్ కళాశాల మైదానంలో ఆదివారం భారీ బహిరంగ సభకు ఏర్పాటు చేశారు.. ఈ సభకు ముందు తెలంగాణ తోపాటు ఆంధ్రప్రదేశ్, కేరళ తాది తర రాష్ట్రాల నుండి వచ్చే కార్యకర్తలు నాయకులతో ఖమ్మం నగర వీధుల్లో భారీ ప్రదర్శనను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు ఆయనతోపాటు ఖమ్మం జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పలువురు మంత్రులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు,సిపిఐ జాతీయ కార్యదర్శి రాజా తోపాటు పలు రాష్ట్రాలకు చెందిన సిపిఐ అగ్ర నాయకులు ఈ సభలో పాల్గొననున్నారు…ఈ శతాబ్ది ఉత్సవాలలో కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలను ఉద్యమాలను ప్రజలకు వివరిస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కకూనాంనేని సాంబశివరావు వెల్లడించారు

## ముఖ్యమంత్రి పర్యటనకు పోలీసుల భారీ భద్రత ఏర్పాట్లు

### (మొదటి పేజీ తరువాయి..)




ఈ సందర్భంగా పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై ఖమ్మం టౌన్ పరిధిలోని సప్తపధి ఫంక్షన్ హాల్లో, రూరల్ డివిజన్ పరిధిలో బ్రీఫింగ్ నిర్వహించి పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు ప్రతి అధికారి, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలంటూ సీపీ సూచించారు. మద్దులపల్లి హెలిప్యాడ్, ముఖ్యమంత్రి కాన్వాయ్ మార్గం, సభ వేదిక ప్రాంతాల పరిసరాలు, అలాగే రూట్ బందోబస్త్ విధులు నిర్వహించే సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. విధులు నిర్వహించే సిబ్బంది సమయస్ఫూర్తితో, క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు. కార్యక్రమానికి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం హెలిప్యాడ్ నుండి ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమ ప్రాంతం వరకు కాన్వాయ్ రిహార్సల్స్ ను నిర్వహించారు. సీఎం కాన్వాయ్ రూట్లో ట్రాఫిక్ సమస్య లేకుండా, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.



## ఏదులాపురం పీఠంపై.. దళితరత్నం..

### (మొదటి పేజీ తరువాయి..)

పాటు ఆయా గ్రామాలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగాయి. తిరిగి 2023 డిసెంబర్‌లో జరిగిన సాధారణ ఎన్నికల్లో అనుహ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అనంతరం పాలేరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు ఎంఎల్‌ఏగా మొదటి సారిగా గెలిచిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆ క్యాబినెట్‌లో కీలక మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం అదే పెద్దతండా మున్సిపాలిటీ తిరిగి ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మరికొన్ని గ్రామాలను కలుపుతూ 32 వార్డులుగా విభజించారు. నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీకి ఎట్టకేలకు ఎన్నికలు జరుగుతుండంతో పాటు ఆ చైర్మన్ పీఠం ఎస్సీ మహిళకు కేటాయించారు.

నూతన మున్సిపాలిటీ ఏదులాపురం చైర్మన్ ఎస్సీ మహిళ

రాష్ట్ర క్యాబినేట్ కీలకంగా వ్యవహరిస్తున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీకి మొట్టమొదటిసారిగా జరిగే ఎన్నికల్లో ఎస్సి మహిళ రిజర్వేషన్ రావడం విశేషం. దీంతో పాలేరు నియోజకవర్గంలోని దళిత సామాజిక వర్గాలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మొట్టమొదటిసారిగా జరిగే ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో రెడ్డి సామాజజిక వర్గంగా పెరుగాంచిన నియోజకవర్గంలో దళిత మహిళకు అవకాశం రావడం అంబేద్కర్ కలలు కన్న దళిత సామాజిక వర్గానికి రిజర్వేషన్లలో సముచితస్థానం లభించిందని దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. వ్యాపార కేంద్రామైన పెద్ద మున్సిపాలిటీలలో దళిత సామాజిక వర్గానికి రిజర్వేషన్లలో ధర్మపీఠంపై పాలన కొనసాగించే రాజ్యాధికారం రావడం దళితరత్నాలకు మేలు జరిగినట్లయింది. శనివారం ఉదయం వరకు మున్సిపాలిటీ పరిధిలో అనేక కోణాలలో జనరల్ అని, బిసి జనరల్ అని, జనరల్ మహిళ అని, ఎన్నో ఊహగాణాలతో సామాజిక మాధ్యమాలలో వచ్చిన వదంతులకు ప్రభుత్వం వార్డు సభ్యులకు, చైర్మన్ పదవులకు ఎన్నికల కమీషన్ రిజర్వేషన్లు ప్రకటించడంతో ఒక్కసారిగా పుకార్లకు తెరపడింది. దీనితో అనేక సామాజిక వర్గాల్లో రిజర్వేషన్ల ప్రక్రియపై కొన్ని వర్గాలు హర్షం వ్యక్తం చేయగా, మరికొన్ని వర్గాలు పెదవి విరిచాయి. ఎప్పటి నుండో కలలు కన్న మరికొన్ని సంపన్న వర్గాలకు ఈ రిజర్వేషన్లు ఎంతో మాత్రం రుచింపలేదు. అయినప్పటికి ఆయా రాజకీయ పార్టీల అధేశాల మేరకు స్థానిక నేతలు నియోజకవర్గ ఇంచార్జిలు గెలుపు గుర్రాల కోసం మళ్లగుల్లాలు పడుతున్నారు. రెండు రోజులు గడుస్తే గానీ ఎవరి బల బలాలు ఎలా ఉంటాయో.. వేచి చూడాల్సిందే.

ఏదులాపురం 32 వార్డుల కు గాను రిజర్వేషన్ వివరాలు ఇలా ఉన్నాయి. మొత్తం 32 వార్డులకు గాను ఎస్టి3, బీసీ6, ఎస్సీ6, జనరల్ 16 సిట్లకు గాను శనివారం అధికారులు కింది విధంగా రిజర్వేషన్లు ప్రకటించారు. 1వ వార్డు ఎస్ సీ, 2వ వార్డు జనరల్ (మహిళ), 3వ వార్డు బీ సీ (మహిళ), 4 వ వార్డు జనరల్ (మహిళ), 5వ వార్డు జనరల్, 6వ వార్డు జనరల్, 6వ వార్డు జనరల్ (మహిళ) 7వ వార్డు జనరల్, 8వ వార్డు బీసీ (మహిళ), 9వ వార్డు ఎస్ సీ, 10 వ వార్డు ఎస్ సీ, 11వ వార్డు జనరల్ (మహిళ), 12వ వార్డు బీ సీ, 13 వ వార్డు బీసీ, 14 వ వార్డు జనరల్, 15 వ వార్డు జనరల్ మహిళ, 16వ వార్డు ఎస్సి, 17వ వార్డు ఎస్సీ మహిళా 18 వ వార్డు జనరల్ మహిళ, 19 వ వార్డు బీసీ మహిళ 20 వార్డు బీసీ, 21 వ వార్డు ఎస్సీ మహిళ, 22వ వార్డు జనరల్, 23 వ వార్డు ఎస్సీ మహిళ, 24 వ వార్డు ఎస్టి, 25 వ వార్డు జనరల్, 26 వార్డు ఎస్టీ మహిళ, 27 వ వార్డు ఎస్టి, 28 వ వార్డు జనరల్, 29వ వార్డు జనరల్ మహిళ, 30 వార్డు జనరల్ మహిళ, 31 వ వార్డు జనరల్ (మహిళ), 32 వ వార్డు జనరల్.

## కిలోమీటర్ రోడ్డు లేక దశాబ్దాలుగా... నరకం చూస్తున్నాం సీఎం సారూ...!

అవిస్కృతమోతాయనేది మహనీయుల ఆకాంక్ష .స్వదేశంపై పరాయి దేశ పాలకులు సాగించిన ఉన్మాద పాలనా పద్ధతుల ద్వారా స్థానిక ప్రజల రాజ్యాలతో పాటు,స్థిర చర ఆస్తులు, నిట్టనిలువునదోచుకొని కట్టు బానిసలుచేసి, ఆకలి, దప్పులకూ ఎల్లుదరువు లేక అందినకాడికి పూటబడి అదీ దొరకక పస్తులు ఉండీ ఉండీ పీనుగల అవతారమెత్తి, కన్నీటి కరువులు తాళలేక సచ్చిబ్రతికిన బ్రతుకుల కన్నీటి దారిద్ర్యాన్ని తన్ని తరామాలంటే స్వతంత్రం సాదించుకోవడం ఒక్కటే ప్రత్యామ్నాయమని ఎంచి మడికట్టిన మహనీయులు పరాయి పాలకులపై ధర్మ పోరాటయుద్ధం చేసి స్వతంత్ర భారతాన్ని సాధించి పురుడు పోసి ప్రపంచఖ్యాతికెక్కారు. నాటి నుండి నేటి వరకు భరత దేశం సొంత ప్రజా పాలనలో నిరంతరం అభివృద్ధికి సోపానదారులు రచిస్తూ ముందడుగు వేస్తూ ప్రపంచ పటంలోనే భారత్ ఉన్నత స్థానంలో ఉండడం గౌరవప్రద శుభపరిణామమే. ఇంకా చెప్పాలంటే బండ్లు ఓడలు అవుతాయి.. ఓడలు బండ్లు అవుతాయనే సామెత నానుడి. కానీ ఇంత పెద్ద ప్రజాస్వామ్య భారత దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనూ నేటికి కొన్ని గ్రామాలకు సరైన దారీ, డొంక,జీవన వసతులు లేక అంధకార గ్రామాలుగానే ఉండి అభివృద్ధికి అందనంత దూరంలో నెట్టబడి రూపం మారక పోగా బండ్లు దుమ్ము పట్టిన బండ్లుగానే గ్రామాలు ఉండడం దురదృష్టకరం. కాగా అందుకు ఏమాత్రం తీసిపోని నిలువెత్తు నిదర్శనంగా దర్శనమివ్వడంతో చేసేది లేక అయ్యా "సీఎం" మహాప్రభో రేవంత్ రెడ్డి సారూ.. మా బతుకులు మార్చండని ఆ గ్రామస్తులు వేడుకుంటున్నారు.ఆ గ్రామమే.. ఖమ్మం జిల్లాలో ఉపముఖ్యమంతి బట్టీ విక్రమార్క ఇలాకా మధిర నియోజకవర్గానికి ఆనుకొని, వైరా నియోజకవర్గ పరిధిలో,కొణిజర్ల మండలంలో కొత్త కాచారం గ్రామ పంచాయతీలో అంతర్భాగంగా ఉన్న "పాత కాచారం గ్రామం"…పేరులో పాత అనే పదం ఉన్నట్లే నేటికీ ఆ ఊరు పేరుతో బోర్డుకూడా లేదంటే అనుమానమే ఐనా అదే నిజంగా వీసమెత్తు అభివృద్ధికి నోచుకోక ,కనీసం సరైన రహదారి లేక ఉన్న కాస్త మట్టి రోడ్డులో , నిత్యం దుమ్ము కొట్టుకొని పాతబడ్డట్లు కనబడుతున్న దుస్థితి నెలకొన్నది, ఆ దారి మధ్యలో సుమారు రెండు సంవత్సరాల క్రితం లో లెవల్ బ్రిడ్జి కూలడంతో.. రెండు, మూడు చక్రాల బండ్లు, ఆటో కూడా సరిగ్గా పోలేని దుర్భర పరిస్థితి నేటికీ సాక్షార్యమే. కాగా ఇట్టి గ్రామం గత స్వాతంత్ర నాటి నుండి దశాబ్దాలకాలంగా అభివృద్ధికి నోచుకోకపోవడం గమనార్హం.ఒక్క అడుగు ముందుకు పడలేదు.. మోదుగు వెంకటి మాజీ సర్పంచ్ ..నేను సర్పంచిగా ఉన్న కాలం.. 2002లో పతకాచారం నుండి కొత్త కాచారం గ్రామానికి మధ్య దూరం కిలో మీటర్ మేర పలు ప్రభుత్వ పధకాలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ నిధులతో మెటల్ రోడ్డు నిర్మాణం చేసినారు. కాగా నాటి నుండి నేటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా కూడా సంబందించిన నాయకులు, అధికారులు స్పందించి దుర్భరంగా మారిన రోడ్డు రిపేరుకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేక పోవడంతో నాడు రోడ్డుకు వేసిన మెటల్ కాస్త ఉడిపోయి, నేడు మట్టి రోడ్డుగా దర్శనమిస్తుందని,అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తక్షణమే స్పందించి రహదారి నిర్మానానికి శ్రీకారం చుట్టాలని కోరినారు.నాడు కమ్యూనిస్టుల కోట.. నేడు కాంగ్రెస్ కోటగా.. గతం నలభై ఏండ్లుగా కొండవనమాల గ్రామ పంచాయతీలో అంతర్భాగంగా ఉన్న కొత్త, పాకాచారం గ్రామాలు కమ్యూనిస్టులకు కంచు కోటగా ఏలిన గ్రామాలకు ప్రభుత్వం నుండి సరైన నిధులు లేక అభివృద్ధికి నోచుకోలేదు.. కాగా నేడు జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఆయా గ్రామాల ప్రజలు మార్పు దిశగా అడుగులు వేసి కాంగ్రెస్ పార్టీ జండా ఎగురవేసి ప్రజా పాలనకు పునాది వేసి చరిత్ర తిరగరాసినారు. కానీ అటు కొత్తకాచారం పాతకాచారం గ్రామానికి కేవలం ఒకే ఒక్క కేలోమీటర్ రహదారి రోడ్డు లేక దుమ్ము కొట్టుకుంటున్న పరిస్థితి దాపరించిందని, సమస్యపై లెక్కలేనన్ని దఫాలు ఉన్నంతాధికారు విన్నవించు కున్నా, వారు పట్టించుకోలేదని తెలిపి, రాజులు మారినా, రాజ్యం స్వరూపం మారినా.. దశాబ్దాలుగా మా గ్రామ దుస్థితి మారక నరకం చూస్తున్నామని ఆ ఊరి ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారూ.. మా పాత కాచారం గ్రామ దుస్థితిపై, ఒక్కసారి కరుణ చూపి,ద్రుష్టి సారించి, మా ఊరులో దుమ్ము పట్టిన ఒకే ఒక్క కిలోమీటర్ మట్టి రోడ్డుకు రహదారి నిర్మించి మోక్షం చూపి పుణ్యం కట్టుకోమని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# కిలోమీటర్ రోడ్డుకు నోచుకోక..
# దశాబ్దాలుగా నరకం చూస్తున్నాం సీఎం సారూ...!

**స్వాతంత్రం నాటినుండి నేటికీ అభివృద్ధికి అందనంత దూరంలో పాతకాచారం గ్రామం..ఉపముఖ్యమంత్రి నియోజకవర్గానికి ఆనుకొని ఉన్నా...అభివృద్ధికి అందనంత దూరంలో నెట్టివేయబడ్డట్లే కనబడుతున్న ఆ గ్రామ దుస్థితి...బ్రిడ్జి కూలీ రెండు ఏండ్లు గడుస్తున్నా రిపేరుకి దిక్కులేదు...నాడు కమ్యూనిస్టుల కంచు కోట..నేడు కాంగ్రెస్ కోటగా ప్రజా పాలనకు పునాది వేసినాం.. మోక్షం చూపండని గ్రామ ప్రజలు వేడుకోలు...**

*కొణిజర్ల జనవరి 17 ప్రభాత వార్త :*

దేశం అభివృద్ధి చెందాలంటే అందుకు మొదటి పునాది ఆచరణాత్మకమైన ఉన్నతమైన ఆలోచనలలే కార్య రూపాలుగా అవిష్కృతమోతాయనేది మహనీయుల ఆకాంక్ష .స్వదేశంపై పరాయి దేశ పాలకులు సాగించిన ఉన్మాద పాలనా పద్ధతుల ద్వారా స్థానిక ప్రజల రాజ్యాలతో పాటు,స్థిర చర ఆస్తులు, నిట్టనిలువునదోచుకొని కట్టు బానిసలుచేసి, ఆకలి, దప్పులకూ ఎల్లుదరువు లేక అందినకాడికి పూటబడి అదీ దొరకక పస్తులు ఉండీ ఉండీ పీనుగల అవతారమెత్తి, కన్నీటి కరువులు తాళలేక సచ్చిబ్రతికిన బ్రతుకుల కన్నీటి దారిద్ర్యాన్ని తన్ని తరామాలంటే స్వతంత్రం సాదించుకోవడం ఒక్కటే ప్రత్యామ్నాయమని ఎంచి మడికట్టిన మహనీయులు పరాయి పాలకులపై ధర్మ పోరాటయుద్ధం చేసి స్వతంత్ర భారతాన్ని సాధించి పురుడు పోసి ప్రపంచఖ్యాతికెక్కారు. నాటి నుండి నేటి వరకు భరత దేశం సొంత ప్రజా పాలనలో నిరంతరం అభివృద్ధికి సోపానదారులు రచిస్తూ ముందడుగు వేస్తూ ప్రపంచ పటంలోనే భారత్ ఉన్నత స్థానంలో ఉండడం గౌరవప్రద శుభపరిణామమే. ఇంకా చెప్పాలంటే బండ్లు ఓడలు అవుతాయి.. ఓడలు బండ్లు అవుతాయనే సామెత నానుడి. కానీ ఇంత పెద్ద ప్రజాస్వామ్య భారత దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనూ నేటికి కొన్ని గ్రామాలకు సరైన దారీ, డొంక,జీవన వసతులు లేక అంధకార గ్రామాలుగానే ఉండి అభివృద్ధికి అందనంత దూరంలో నెట్టబడి రూపం మారక పోగా బండ్లు దుమ్ము పట్టిన బండ్లుగానే గ్రామాలు ఉండడం దురదృష్టకరం. కాగా అందుకు ఏమాత్రం తీసిపోని నిలువెత్తు నిదర్శనంగా దర్శనమివ్వడంతో చేసేది లేక అయ్యా "సీఎం" మహాప్రభో రేవంత్ రెడ్డి సారూ.. మా బతుకులు మార్చండని ఆ గ్రామస్తులు వేడుకుంటున్నారు.ఆ గ్రామమే..ఖమ్మం జిల్లాలో ఉపముఖ్యమంతి బట్టీ విక్రమార్క ఇలాకా మధిర నియోజకవర్గానికి ఆనుకొని, వైరా నియోజకవర్గ పరిధిలో,కొణిజర్ల మండలంలో కొత్త కాచారం గ్రామ పంచాయతీలో అంతర్భాగంగా ఉన్న "పాత కాచారం గ్రామం"...పేరులో పాత అనే పదం ఉన్నట్లే నేటికీ ఆ ఊరు పేరుతో బోర్డుకూడా లేదంటే అనుమానమే ఐనా అదే నిజంగా వీసమెత్తు అభివృద్ధికి నోచుకోక ,కనీసం సరైన రహదారి లేక ఉన్న కాస్త మట్టి రోడ్డులో , నిత్యం దుమ్ము కొట్టుకొని పాతబడ్డట్లు కనబడుతున్న దుస్థితి నెలకొన్నది, ఆ దారి మధ్యలో సుమారు రెండు సంవత్సరాల క్రితం లో లెవల్ బ్రిడ్జి కూలడంతో.. రెండు, మూడు చక్రాల బండ్లు, ఆటో కూడా సరిగ్గా పోలేని దుర్భర పరిస్థితి నేటికీ సాక్షార్వమే. కాగా ఇట్టి గ్రామం గత స్వాతంత్ర నాటి నుండి దశాబ్దాలకాలంగా అభివృద్ధికి నోచుకోకపోవడం గమనార్హం.ఒక్క అడుగు ముందుకు పడలేదు.. మోదుగు వెంకటి మాజీ సర్పంచ్ ..నేను సర్పంచిగా ఉన్న కాలం.. 2002లో పతకాచారం నుండి కొత్త కాచారం గ్రామానికి మధ్య దూరం కిలో మీటర్ మేర పలు ప్రభుత్వ పధకాలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ నిధులతో మెటల్ రోడ్డు నిర్మాణం చేసినారు. కాగా నాటి నుండి నేటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా కూడా సంబందించిన నాయకులు, అధికారులు స్పందించి దుర్భరంగా మారిన రోడ్డు రిపేరుకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేక పోవడంతో నాడు రోడ్డుకు వేసిన మెటల్ కాస్త ఉడిపోయి, నేడు మట్టి రోడ్డుగా దర్శనమిస్తుందని,అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తక్షణమే స్పందించి రహదారి నిర్మానానికి శ్రీకారం చుట్టాలని కోరినారు.నాడు కమ్యూనిస్తుల కోట.. నేడు కాంగ్రెస్ కోటగా..గతం నలభై ఏండ్లుగా కొండవనమాల గ్రామ పంచాయతీలో అంతర్భాగంగా ఉన్న కొత్త, పాకాచారం గ్రామాలు కమ్యూనిస్టులకు కంచు కోటగా ఏలిన గ్రామాలకు ప్రభుత్వం నుండి సరైన నిధులు లేక అభివృద్ధికి నోచుకోలేదు.. కాగా నేడు జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఆయా గ్రామాల ప్రజలు మార్పు దిశగా అడుగులు వేసి కాంగ్రెస్ పార్టీ జండా ఎగురవేసి ప్రజా పాలనకు పునాది వేసి చరిత్ర తిరగరాసినారు. కానీ అటు కొత్తకాచారం పాతకాచారం గ్రామానికి కేవలం ఒకే ఒక్క కేలోమీటర్ రహదారి రోడ్డు లేక దుమ్ము కొట్టుకుంటున్న పరిస్థితి దాపరించిందని, సమస్యపై లెక్కలేనన్ని దఫాలు ఉన్నంతాధికారు విన్నవించు కున్నా, వారు పట్టించుకోలేదని తెలిపి, రాజులు మారినా, రాజ్యం స్వరూపం మారినా.. దశాబ్దాలుగా మా గ్రామ దుస్థితి మారక నరకం చూస్తున్నామని ఆ ఊరి ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారూ.. మా పాత కాచారం గ్రామ దుస్థితిపై, ఒక్కసారి కరుణ చూపి,దృష్టి సారించి, మా ఊరులో దుమ్ము పట్టిన ఒకే ఒక్క కిలోమీటర్ మట్టి రోడ్డుకు రహదారి నిర్మించి మోక్షం చూపి పుణ్యం కట్టుకోమని గ్రామస్తులు వేడుకుంటున్నారు.









## వార్డుల వారీగా కార్యాచరణ ప్రణాళిక

**గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యం**

**భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ హీ రా లాల్**

*కారేపల్లి జనవరి 17 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ లో వార్డుల వారీగా సమస్యలు గుర్తించి కార్యాచరణ ప్రణాళిక కనుగుణంగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష ్యంగా పాలకవర్గం పనిచేస్తుందని భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ బానోతు హీరలాల్ అన్నారు. మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యాలయం నందు శనివారం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామసభలో ప్రధానంగా వార్డుల వారీగా సమస్యలను వార్డు సభ్యులు వివిధ శాఖలకు సంబంధించి సిబ్బంది సూచనల కనుగుణంగా గుర్తించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో ప్రజలకు మోలిక వసతులు కల్పించడమే ప్రధాన ఎజెండాగా పాలకవర్గం పనిచేస్తుందన్నారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. పంచాయితీ లో ప్రధాన సమస్యలను కార్యాచరణ ప్రణాళిక ద్వారా పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామన్నారు. ఈనెల 20వ తేదీన పంచాయతీ పాలకవర్గ సమావేశాల్లో తీర్మాన పనులకు సంబంధించి తీర్మానాలను ఆమోదించి దశలవారీగా పూర్తి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పి అనిల్ కుమార్ గ్రామ ఉప సర్పంచ్ బిక్కులాల్ జిపిఓబి సుమతి వార్డు సభ్యులు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్ వీర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## వైరా బస్టాండ్ లో పిక్ పోకేటింగ్ మహిళలు

*వైరా టౌన్ జనవరి 17 (ప్రభాతవార్త)*

వైరా బస్టాండ్ లో శనివారం సాయంత్రం సుమారు 3.30 గంటల సమయంలో ఒక మహిళ బ్యాగు లోనుంచి 10 వేల నగదు, బంగారు మంగళ సూత్రం బిళ్ళ, సెల్ ఫోన్ దొంగిలించారు. వైరా ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం ఎర్రుపాలెం మండలం సఖిన వీడు గ్రామానికి చెందిన కడియాల పుష్పలత సత్తుపల్లి వెళ్లేందుకు వైరా వచ్చి తిరిగి సత్తుపల్లి వెళ్లేందుకు బస్ ఎక్కుతున్న సమయం లో పుష్పలత బ్యాగులో ఉంచిన నగదు,బంగారు మంగళ సూత్రం బిళ్ళ,5000 రూపాయల విలువకలిగిన సెల్ ఫోన్ దొంగిలించారు. బాధితురాలు సమీపం లోని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఎస్ ఐ పి రామారావు బస్టాండ్ లోని సి సి ఫుటేజ్ లు పరిశీలించగా ముగ్గురు మహిళలు దొంగతనానికి పాల్పడినట్లు బయట పడినట్లు తెలిపారు. బస్టాండ్ లో రద్దీగా ఉన్న బస్సుల వద్దకు వెళ్ళి ప్రయాణీకుల్లాగా బస్ ఎక్కుతూ దొంగతనానికి పాల్పడు తిన్నట్లు తెలిపారు. అట్టి మహిళ ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని ఎస్ కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## వైరా నదిలో గల్లంతయిన యువకుడు మృతి

*వైరా రూరల్ జనవరి 17 ప్రభాతవార్త*

వైరా మండలంలోని దాచాపురం గన్నవరం గ్రామాల మధ్యనున్న వైరా నదిలో శుక్రవారం సాయంత్రం చిన్న కోరుకొండకు చెందిన షేక్ నాగుల్ మీరా (32) చెందిన యువకుడు గన్నవరం నుంచి ద్విచక్ర వాహనంపై నెమలి వైపు వస్తున్న వైరా నదిపై ఉన్న కాజీ వే పై ప్రయాణిస్తుండగా ద్విచక్ర వాహనం నదిలో పడి గల్లంతయ్యాడు.. శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి వచ్చిన రిస్క్ టీం గాలింపు చర్యలు చేపట్టగా షేక్ నాగులు మీరా మృతదేహం లభ్యం అయింది. వైరా ఎస్సై పుష్పాలు రామారావు దర్యాప్తు చేపట్టారు

## పేకాట, కోడిపందాల స్థావరాలపై పోలీసులు దాడులు

*దమ్మపేట రూరల్ జనవరి 17 ప్రభాతవార్త :*

మండల పరిధిలో పేకాట, కోడిపందాల స్థావరాలపై నమ్మదగిన సమాచారంతో దాడులు నిర్వహించి పలువురుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు. ముష్టిబండ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపు తీసుకొని వారి వద్ద నుంచి రూ:6650/నగదును పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నాగుపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రూ:6280/నగదు నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు పరారీలో ఉన్నారు. అలాగే తొట్టి పంపు గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2 కోడిపుంజులు, రూ:3250/నగదు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామని తెలియజేశారు. వీటన్నిటిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

## గ్రేస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం..

**ప్రారంభించి..అభినందనలు తెలిపిన సర్పంచ్ పూనాటి బాబురావు**

*కొణిజర్ల జనవరి 17 ప్రభాత వార్త*

:పేదలకు మారుమూల ప్రాంతాల వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందుల అందించి ఆరోగ్య సేవలు చేయడం అభినందనీయమని సర్పంచ్ పునాటి బాబు అన్నారు.శనివారం మండల పరిధిలో, చిన్నమునగాల గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రేస్ జనరల్ హాస్పిటల్ తనికెళ్లవారు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ పూనాటి బాబు ప్రారంభించారు. గ్రేస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నరసింహారావు, డాక్టర్ కొమ్ము ప్రశాంత్ సిబ్బందితో కలిసి సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, పెద్దలు, హాస్పటల్ సూపర్వైజర్ అరుణ్ సందీప్,లోకల్ కన్వీనర్ మోదుగు వినోద్ కుమార్,సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ పోతిరెడ్డి సత్యవతిని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండలపరిధిలోని లక్షీ ్మపురం గ్రామ మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి సతీమణి ఆ గ్రామ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి సత్యవతి ఇటీవల మోకాలు శాస్త్ర చికిత్స చేయించుకున్న నేపథ్యంలో విషయాన్ని తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం లక్షీ ్మపురం లోని వారి నివాసానికి వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని ఆత్మీయంగా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ బాదం వెంకటేశ్వర రెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ కాంగ్రెస్ నాయకులు బాదం రమేష్ రెడ్డి, నగులూరి వీరారెడ్డి, ఇంగువ రమేష్, కాటం వెంకట్రామిరెడ్డి, దుగ్గు ఆదిరెడ్డి, యారం లక్ష్మిరెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బాదం మణికంఠ రెడ్డి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బుర్గంపహాడ్ సి హెచ్ సి వైద్యశాలలో మొట్టమొదటి సిజేరియన్ ఆపరేషన్ చేసిన వైద్యులు

**- తల్లి బిడ్డ క్షేమం వైద్యశాల పురోగతిపై హర్షం వ్యక్తం చేసిన ఎంఎల్ఏ పాయం, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బుర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ



వైద్యశాల లో మొట్టమొదటి సీజేరియన్ (పెద్దాపెరేషన్) చేసి తల్లి బిడ్డ క్షేమంగా ఆసుపత్రి వైద్యులు వైద్యం అందించారు .సారపాక కి చెందిన బానోత్ మమత అనే 26 ఏళ్ల మహిళకి మొదటి కాన్పు సీజేరియన్ కాగా రెండో కాన్పు కోసం బుర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్నవ కోసం చేరగా పరీక్షి ంచిన ప్రసూతి వైద్యురాలు డా అనూష లక్షి ్మ శనివారం సిజేరియన్ ఆపరేషన్ చేసి పండంటి 3 కేజీల మగబిడ్డకు పురుడుపోసారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. గతంలో మామూలు ఆసుపత్రిగా ఉన్న ఆసుపత్రి ని 2022 లో వైద్య విధాన పరిషత్ లోకి 30 పడకల ఆసుపత్రి గా మార్చారు. కాకపోతే 30 పడకల కి సరిపడా భవనం, మోలిక సదుపాయాలు మంజూరు కాలేదు. స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచన మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ చూపి ఆసుపత్రికి కావలసిన మోలిక సదుపాయాలు, ఆపరేషన్ థియేటర్ కి అవసరమైన పనిముట్లు సమకూర్చారు. జిల్లా ఆసుపత్రుల ప్రధాన సమన్వయ అధికారి డాక్టర్ రవి బాబు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గతం లో ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులను, ఇటీవలే ఒక ప్రసూతి వైద్యురాలిని నియమించారు. అలాగే 24 గంటల వైద్య సదుపాయాలు, రక్త పరీక్షల యంత్రాలు, డెంటల్ పరికరాలు ఏర్పాటు చేశారు. వైద్యులు అందుబాటులో లో ఉండడం తో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. సుమారు రెండు కోట్ల డీఎంఎఫ్టీ నిధులతో నూతన ఆసుపత్రి భవంతి ని ఆరునెలల క్రితం స్థానిక ఎం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించగా నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆసుపత్రికి లో మొట్టమొదటి సీజేరియన్ ఆపరేషన్ జరగడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

**- మెరుగైన సేవలు అందించేందుకు కృషి**

**- ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ముక్కంటేశ్వరావు**



గత ఒక సంవత్సరం నుండి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు విజయవంతంగా జరుగుతున్నాయని, ఇప్పుడు పెద్దపరేషన్ చేయడం వల్ల పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ అవుతున్నాయని, సేవలు మెరుగు పరచడానికి ఎం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారని, డీసీఎచ్ఎస్ రవి బాబు నిరంతర పర్యవేక్షణ లో అన్ని విధాలుగా ఆసుపత్రి ని అభివృద్ధి చేస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ముక్కంటేశ్వరావు తెలిపారు.

**- సేవలు మరింత విస్తృతం చేస్తాం**

**- డీసీ ఎచ్ ఎస్ రవి బాబు**

ఇటీవలే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చర్ల మరియు జిల్లాలో ఇతర వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల పనితీరును రాష్ట్ర సచివాలయం లో సమీక్షించి వైద్య సిబ్బంది ని జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యేకంగా అభినందించారనీ, ఏ జిల్లా లో లేని విధంగా ఈ ఆపరేషన్ తో జిల్లాలో లోని ఉన్న ఏడు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో సైతం ఆపరేషన్ థియేటర్ సేవలు, ప్రసూతి సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చినట్టు అయిందని డీసీ ఎచ్ ఎస్ రవి బాబు తెలిపారు. త్వరలోనే బుర్గంపహాడ్ లో డయాలిసిస్ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని అతి త్వరలోనే నూతన ఆసుపత్రి భవంతి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. బూర్గంపహాడ్ ప్రజలు సిజేరియన్ ఆపరేషన్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఇక లేదని ఆయన చెప్పారు.

**- వైద్యులను అభినందించిన ఎమ్మెల్యే పాయం**

శనివారం గర్భిణీ స్త్రీకి ఆపరేషన్ చేసి తల్లి బిడ్డ క్షేమంగా ఉండటానికి దోహదపడిన వైద్యులను ఆయన స్వయంగా బలింతరాలను పరామర్శించి అభినందించారు. ప్రభుత్వ వైద్య సేవలు విస్తృతం చేసి ప్రజలకు అవగాహన కల్పించి రోజురోజుకు పెరిగే విధంగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని అభివృద్ధి విషయంలో ఎన్ని నిధులు కావాలంటే అన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి వరంగా మారాలని సూచించారు. ఆపరేషన్ లో ఆసుపత్రి సూపరింటెండెంట్ పిల్లల వైద్య నిపుణులు డా ముక్కంటేశ్వరావు, ప్రసూతి వైద్యురాలు అనూష లక్ష్మి, మత్తు డాక్టర్ డా రామ్ ప్రసాద్, నర్సింగ్ ఆఫీసర్ రేవతి, కరుణశ్రీ, పద్మ, జ్యోతి, నర్సింహ , కవిత ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిల్ క్రికెట్ టోర్నీ విజేత చెర్ర్రీ II

**- రన్నర్‌గా దుమ్ముగూడెం**

**- విజేతలకు బహుమతులు అందజేసిన మేజర్ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం**

**భద్రాద్రికొత్తగూడెం జనవరి 17 ( ప్రభాతవార్త ):** మండలం లోని గడింకోట క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న నాలుగు మండలాల క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ శనివారం హోరాహోరీగా సాగింది. మొత్తం12 జట్టు పాల్గొనగా చర్ల మండలానికి చెందిన చెర్రీ 11 జట్టు దుమ్ముగూడెం మండలానికి చెందిన జట్టు ఫైనల్ కు చేరుకున్నాయి. దుమ్ముగూడెం పై చర్ల చెర్రీ 11 జట్టు విజయం సాధించింది. దుమ్ముగూడెం జట్టు రెండో స్థానంలో నిలిచింది. మూడవ స్థానంలో సిపిల్ లైన్స్ జట్టు నిలిచింది. బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా మేజర్ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం కాంగ్రెస్ పార్టీ భద్రాచలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు



బోరా పెద్దిరెడ్డి విజేతగా నిలిచిన చెర్రీ 11 జట్టు కు రూ. 40వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన దుమ్ముగూడెం జట్టుకు 20వేలు, మూడవ స్థానంలో నిలిచిన సిపిల్ లైన్స్ కు10 వేలు అందజేశారు. ఫైనల్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా హేమంత్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ నవీన్, బెస్ట్ బౌలర్ నవీన్, బెస్ట్ ఫీల్డర్ కుంజా రఘు కి . బహుమతులతో పాటు షీల్డ్ ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీన ప్రాంతం లో క్రికెట్ టోర్నీని నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాకి అనిల్, అలవాల బాలు, ఆలం సతీష్, పంజా రాజు, దొంతు సాయి, శీలం సాగర్, పొలం సాగర్ స్థానిక యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# రాయపూడి జీవమ్మకు ఎమ్మెల్యే నివాళులు

దుమ్ముగూడెం. ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలం రేగుబల్లి గ్రామానికి చెందిన జెపిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు రాయపూడి యేసురత్నం మాతృమూర్తి రాయపూడి జీవమ్మ(70) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందింది మృతదేహాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం సందర్శించి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆ కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో కుంజా శ్రీనివాసరావు మోత్కూరి శ్రీకాంత్ పొడియం సుబ్బారావు ఎస్.కె ఖాదర్ పలువురు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ గుడిలో చోరీ

దుమ్ముగూడెం . ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్ద నల్లబెల్లి గ్రామం వద్ద ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి గుడిలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది గుర్తుతెలియని దుండగులు ఆలయం వద్ద ఉన్న హుండీని ఎత్తుకెళ్లారు హుండీలో సుమారు 30 వేల రూపాయలు నగదు ఉన్నట్లుగా గ్రామస్తులు గుడి సభ్యులు అంచనా వేశారు శనివారం ఉదయం గుడి వద్దకు వెళ్లిన గ్రామస్తులకు గుడిలో ఉన్న హుండీ చోరీకి గురైనట్లు గుర్తించారు దీంతో దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం అందించారు.

# అదృశ్యమైన వ్యక్తి శవమై కనిపించాడు



దుమ్ముగూడెం. ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్న బండిరేవు గ్రామానికి చెందిన తంత్రపల్లి నరసయ్య (68) అనే వ్యక్తి శుక్రవారం అర్ధరాత్రి అదృశ్యమై శనివారం శవమై కనిపించాడు మతిస్థిమితం లేని నరసయ్య శుక్రవారం అర్ధరాత్రి ఇంటి నుండి బయటకు వెళ్ళినాడు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు శనివారం ఉదయం చుట్టుపక్కల వెతక సాగారు గతంలో కూడా మృతుడు నరసయ్య మతిస్థిమితం లేకుండా ఇంటి నుండి బయటకు వెళ్లిఅదృశ్యమై కొన్ని రోజుల తర్వాత కనిపించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఇదిలా ఉండగా చర్ల మండలం కుదునూరు గ్రామ సమీపంలోని తాళి పేరు ప్రధాన కాలువ సమీపంలో మృతదేహాన్ని స్థానికులు గుర్తించి మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు సంఘటన స్థలం వద్దకు వెళ్లి నరసయ్య మృతదేహాన్ని గుర్తించారు.

# గోదావరిలో పడి వ్యక్తి మృతి

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :** మణుగూరు మండలంలోని గోదావరిలో పడి ఓ వ్యక్తి మృతి చెందారు. ఇందుకు సంబంధించి మణుగూరు సీఐ పాటి నాగ బాబు తెలిపిన వివరాల ప్రకారం జార్ఖండ్ కు చెందిన రంజిత్ యాదవ్ (21)అనే వ్యక్తి మణుగూరు మండలంలోని తిర్లాపురం ఇసుక ర్యాంపు లో జెసిబి డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఈ నెల 16 తేదీ సాయంత్రం సమయంలో ఇసుక ర్యాంపులో పని ముగిసిన తర్వాత రంజిత్ యాదవ్ గోదావరిలో స్నానం చేసేందుకు దిగి గల్లంతైనట్లు శనివారం మృతదేహం గోదావరిలో నీటిలో లభ్యమైనట్లు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి అతని మృతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పేదల సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**- కళ్యాణ్ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** పేదల సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్



ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కేఆర్ కె.వి ప్రసాద్ అధ్యక్షతన సుమారు 27 మందికి కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదగా నూతన సర్పంచుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క బూర్గంపహాడ్ మండలంలోని 350 మందికి కళ్యాణ లక్ష్మి ్మ ,షాది ముబారక్ చెక్కులను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. అదేవిధంగా 270 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడమే కాకుండా ఆపరేషన్కు ముందు నిరుపేదల కోసం ఎన్ఓసి ద్వారా డబ్బులు మంజూరు చేసి ఆపరేషన్ చేయించిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వ ఎమ్మెల్యేగా తన అదృష్టమని నిరుపేదలకు సేవ చేసుకునే అదృష్టంగా భావించి నియోజకవర్గాన్ని ఒకటి సంక్షేమ పథకాలు అమలు సక్రమంగా లబ్ధిదారికి అందించడం మరొకటి నియోజకవర్గం అభివృద్ధిని వేగం పెంచడం తన లక్ష ్యమని అందులో అందరికంటే ముందు వరుసలో ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ప్రజలు సంతోషం మధ్యలో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నిలబెడుతుందని అన్నారు. భూ భారతి చట్టంతో భూమిపై హక్కు ఉన్నవాడికి ఒక భద్రతతో పాటు భవిష్యత్తులో ఒక కవచం గా ఉంటుందని బడ్జెట్ అనంతరం వెంటనే భూభారతి పనులు వేగంగా ఉంటాయన్నారు. గతంలో సాదా బైనామా దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం ఇస్తూ గతన పట్టా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందన్నారు. రెమినేషన్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథంలో 13 రాష్ట్రాల లో జరుగుతున్న పరిశీలన అనంతరం భూభారతి



చట్టం ఒక ప్రత్యేకతను చోటు చేసుకుంటుందని గుర్తు చేశారు. పేదల సంక్షేమం కొరకు రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిన వెనకడుగు వేయకుండా ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన సమయంలో ఒకటి రెండు రోజులు ఆలస్యమైన అమలు చేసి తీరుతున్నామన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా చేసి తాము అధికారంలో వచ్చేసరికి ప్రతి ఒక్కడి నెత్తిమీద అప్పుల భారం మోపి స్వలాభం కోసం వారి కుటుంబ మేలు కోసం కుటుంబ పరిపాలన చేసినటువంటి గత ప్రభుత్వం అప్పులకు నెల నెల వడ్డీ కట్టుకుంటూ ఎక్కడ కూడా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వెనకడుగు వేయడం లేదన్నారు. మండలంలోనీ 18 పంచాయతీల్లో సుమారు 700 ఇల్లు మంజూరు చేసి మొదటి విడతను పూర్తి చేయనున్నామన్నారు. విడుదలవారీగా రానున్న మూడు సంవత్సరాలలో అర్హులైన ప్రతి పేదవాడికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో కులమతాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు పార్టీలకు అతీతంగా ప్రతి పేదవానికి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని మరోసారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపుడి కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల నాగమణి, జిల్లా మైనారిటీ సంఘం అధ్యక్షులు మహిమూద్ ఖాన్, సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, లక్ష్మీ ్మపురం సర్పంచ్ బాదం వెంకటేశ్వర్రెడ్డి, మోరంపల్లి బంజర్ సర్పంచ్ బొర్రా సుభద్ర, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ సరోజిని, బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు, పినపాక సర్పంచ్ బాణావత్ పద్మ, ఉప్పు సాక సర్పంచ్ వర్ష మంగమ్మ, నకిరి పేట సర్పంచ్ శర్వనాగమణి,, కృష్ణ సాగర్ సర్పంచ్ తాటివాని, సోంపల్లి సర్పంచ్ తాటి లక్ష్మి ్మ, ముసలమడుగు సర్పంచ్, పూణెం సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, చిప్పరాజు, కైపు శ్రీనివాస్ రెడ్డి, వీరారెడ్డి, నస్కూరి లక్ష్మీ ్మనారాయణ , లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని వినతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 17:**

మండల పరిధిలోని వినోబానగర్ గ్రామ పంచాయతీలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం మంజూరు చేస్తున్న గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని స్థానిక సర్పంచ్ గంగావత్ నవీన్ కు శనివారం గ్రామ సమాఖ్య సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన సర్పంచ్ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్థలం కేటాయింపు కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా పంపిణీ చేస్తున్న చీరలను



సర్పంచ్ చేతుల మీదుగా సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ బండ్ల మధుసూదన్ రావు, వీవోఏ త్రివేణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 20న ఉద్యోగ మేళా

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 17:** ఐటీసీ మరియు ప్రథం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 20వ తేదీన ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అజయ్ శనివారం తెలిపారు.18నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగి ఉండి 8, 9, 10వ తరగతితో పాటు ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లమో విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఉద్యోగ మేళాకు హాజరు కావచ్చని తెలిపారు. హోటల్ మేనేజ్మెంట్, ఎలక్ట్రీషియన్, సోలార్, బ్యూటీషియన్, నర్సింగ్, మెకానికల్, డేటా ఎంట్రీ ఆపరేటర్ వంటి వివిధ ఉద్యోగ రంగాల్లో ప్రవేశం పొందే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఆసక్తి మరియు అర్హత గల మండలంలోని నిరుద్యోగ అభ్యర్థులు జనవరి 20న ఉదయం10 గంటలకు జరిగే ఉద్యోగ మేళాకు తమ జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరై, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సందేహాలు కోసం ఐటిసి, ప్రథ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ వెంకట్రాం 9177641543ను సంప్రదించాలని తెలిపారు.



## టిపిటిఎఫ్ డైలీ క్యాలెండర్ ఆవిష్కరణ

**- టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగరాంబాబు**

**ఆళ్లపల్లి జనవరి 17 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మర్కోడు అనంతోగు బాలుర బాలికల ఆశ్రమఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో డైరీ క్యాలెండర్ టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ విద్యారంగ అభివృద్ధి ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే టి పి టి ఎఫ్ ప్రధాన లక్ష ్యమని వారన్నారు. ఇది ప్రతి ఉపాధ్యాయుడికి మార్గదర్శంగా నిలుస్తుందని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు విద్యారంగా అభివృద్ధి కోసం టీపిటిఎఫ్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోతు బొజ్యా ఈసం ముత్తయ్య కార్యవర్గ సభ్యులు లక్ష ్మయ్య బాలకృష్ణ రవికుమార్ ముని సోమేశ్వరరావు లక్ష ్మణ్ రాంబాబు లక్ష్మి ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీ విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే పాయం



**పినపాక, ప్రభాతవార్త, జనవరి 17:**

గంగిరెడ్డి పెద్ద రంగారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామంలో గల మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు శనివారంతో ఘనంగా ముగిశాయి.ప్రారంభం నుంచి ఉత్సాహంగా సాగిన టోర్నమెంట్‌లో మండలంతో పాటు పరిసర ప్రాంతాల జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం,గ్రామీణ స్థాయిలో క్రీడా సంస్కృతిని పెంపొందించడం లక్ష ్యంగా ఈ పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఫైనల్ మ్యాచ్‌లో కరకగూడెం జట్టు,ఇ బయ్యారం జట్టు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో ఇ బయ్యారం జట్టు ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించి విజయం సాధించింది.బ్యాటింగ్, బౌలింగ్,ఫీల్డింగ్‌లో సమర్థవంతంగా రాణించి ఇ బయ్యారం జట్టు ట్రోఫీని సొంతం చేసుకుంది.కరకగూడెం జట్టు సైతం చివరి వరకు పోరాడి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.పోటీల ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గెలుపొందిన ఇ బయ్యారం జట్టు క్రీడాకారులకు ఆయన చేతుల మీదుగా ట్రోఫీతో పాటు బహుమతులు అందజేశారు.ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల్లో ముందుకు రావడం అభినందనీయమని, క్రీడలు క్రమశిక్షణతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఇలాంటి టోర్నమెంట్‌లు మరిన్ని నిర్వహించి యువతకు అవకాశాలు కల్పించాలని సూచించారు.పోటీలు విజయవంతంగా ముగియడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ గ్రామీణ యువతలో క్రీడాపై ఆసక్తిని మరింత పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో ఎస్ఐ సురేష్,ట్రస్ట్ నిర్వాహకులు,స్థానిక ప్రజాప్రతినిధులు , క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిఆర్సి ఫిట్మెంట్ను వెంటనే ప్రకటించాలి

**- గిరిజన సంక్షేమ శాఖ పండిట్, పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలి**



**టేకులపల్లి జనవరి 17 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండున్నర సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పిఆర్సి ఫిట్మెంట్ను వెంటనే ప్రకటించాలని,గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్, పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలో జరిగిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్)నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీ ప్రకారం సమ్మె కాలానికి జీతాన్ని చెల్లించి,వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,గిరిజన సంక్షేమ శాఖలోని సిఆర్టిలకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని,పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు డి.జగన్, టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి.సమ్మయ్య, ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు, బి.వాల్య నాయక్, బి.కస్నా నాయక్, మోకాల శ్రీనివాసరావు, డి.వీరన్న, ఎం.రాంబాబు, టి.రామారావు, కె.రమేష్, బి.శ్రీవాణి, జి.బిచ్చ, బి.వీరన్న, జానయ్య పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్ సమస్యలపై డీజీఎంకు ఐఎన్‌టీయూసీ మెమరాండం

**రుద్రంపూర్, జనవరి 17(ప్రభాతవార్త):**

కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌కు సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ నాయకులు డీజీఎంకు మెమరాండం అందజేశారు. శనివారం రోజున కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి ఎండి రజాక్ ఆధ్వర్యంలో, ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాషా అధ్యక్షతన, ఉద్యోగులందరి సమక్షంలో వర్క్‌షాప్ డీజీఎం జె. క్రిస్టఫర్కు మెమరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ నాయకులు వర్క్‌షాప్‌లో టెక్నీషియన్లు రిటైర్మెంట్ కావడంతో ఖాళీ అయిన పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ముఖ్యంగా ఎలక్ట్రిషియన్‌లు, ఫిట్టర్ల నియామకం వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పంప్ సెక్షన్, ఫ్యాబ్రికేషన్ సెక్షన్‌లలో ప్లే డేలను పెంచాలని కోరారు. వర్క్‌షాప్ ఉద్యోగులకు సంబంధించిన ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు త్వరగా పూర్తి చేయాలని, స్టోర్స్ పనుల కోసం ఇద్దరు క్లర్క్‌లను నియమించాలని, ఉద్యోగుల కోసం టీ–టిఫిన్ క్యాంటీన్ హాల్‌ను త్వరగా నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం వర్క్‌షాప్‌లో ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రవేశపెట్టేలా పై అధికారులతో చర్చించి అమలు చేయాలని కోరారు. వర్క్‌షాప్‌లో టెండల్, మాన్‌పవర్ పెంచాలని, ఉద్యోగుల సీఎంపీఎఫ్ లెక్కల స్లిప్పులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాక్ షిఫ్ట్‌లో పనిచేసే టెక్నీషియన్‌లు,



జనరల్ అసిస్టెంట్లకు వామ్ కోట్లు, రేన్ కోట్లు (ప్యాంట్–షర్ట్) ఇవ్వాలని, ఎంవీ డ్రైవర్లకు ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన వామ్ కోట్లు ఇప్పటివరకు ఇవ్వలేదని, వాటిని వెంటనే అందజేయాలని కోరారు. అలాగే యూనిఫామ్‌ను మెరుగైన నాణ్యత గల పెద్ద పన్నా క్లాత్‌తో అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మెమరాండానికి స్పందించిన డీజీఎం జె. క్రిస్టఫర్ పై అధికారులతో చర్చించి సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని సానుకూలంగా హామీ ఇచ్చినట్లు ఐఎన్‌టీయూసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ యాకువుద్దీన్, బాబుదిన్, బుజ్జ వెంకటస్వామి, గుగులోత్ నరేష్, కే. సత్యనారాయణ, టీఆర్‌ఎస్ రాజు, జడల చంద్రశేఖర్, యేసు రత్నం, వెంకటేశ్వరరావు, ప్రవీణ్, సార సమ్మయ్య, అజ్మీర్ కిషన్, ముజాహిద్ ఖాన్, వై. ఈశ్వరరావు, మహమ్మద్ గౌస్, సామ్యూల్ సుధాకర్, శ్రీహరి, శివ జాన్సన్, కాజా పాషా, కిరణ్ కుమార్, కొప్పుల కుమార్, సముద్రాల శ్రీనివాస్, జీవీఎల్ శ్రీనివాస్, పరశురాములు, కస్తూరి రమేష్, సలిగంటి శ్రీనివాస్ తదితర ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదర్సా అరబియా ఇనాదుల్ ఉలూమ్ నూతన 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**కొత్తగూడెం టౌన్, జనవరి 17(ప్రభాతవార్త):**

ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్తలు డా. షైక్ ఖలీల్, డా. షైక్ ఖాదర్ ఆధ్వర్యంలో ఖమ్మం మద్రిపేడ బంగ్లా సమీపంలో ఉన్న మదర్సా అరబియా ఇనాదుల్ ఉలూమ్ రూపొందించిన నూతన 2026 సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌ను రాష్ట్ర మైనారిటీ నాయకులు, ఉర్దూ ఘర్ అధ్యక్షులు డా. నయీమ్ ఖురేషి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మదర్సా రానున్న కాలంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షి స్తూ నిర్వాహకులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మహమ్మద్ రౌఫ్, సీనియర్ జర్నలిస్టు వహాబ్, జుబేద్ ఆలం, ఫైజుద్దీన్ తదితరులు పాల్గొని



కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి సీఎస్ఆర్ సహకారం అందించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**కొత్తగూడెం, జనవరి, 17 ప్రభాతవార్త:**



కలెక్టర్ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ బృంద సభ్యులు గురువారం జిల్లాలోని పలు పాఠశాలలు మరియు భవిత కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాల్వంచ మండలంలోని భవిత కేంద్రం మరియు కోయ గట్టు పాఠశాలలను పరిశీలించారు. కోయ గట్టు పాఠశాల వద్ద కౌజు పిట్టల పెంపకం ద్వారా ఒక సాధారణ వ్యక్తికి వచ్చే ఆదాయం, ఉపాధి



అవకాశాలపై జిల్లా కలెక్టర్ సీఎస్ఆర్ బృంద సభ్యులకు వివరించారు. అనంతరం బూర్గంపాడు మండలంలోని చెరువు సింగారం ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి సీఎస్ఆర్ నిధుల ద్వారా సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ బృంద సభ్యులను కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎస్ఆర్ సంస్థల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ఈ పర్యటనలో సీఎస్ఆర్ బృంద సభ్యులు కోటా లక్ష్మీ ్మనరసింహ, రఘు, సుమంత్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు శ్రీ. సైదులు, వి. సతీష్ కుమార్, పాల్వంచ మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మాస శివరాత్రి సందర్భంగా పెద్దమ్మగుడిలో ఘనంగా రుద్రహోమం

**పాల్వంచ టౌన్, జనవరి 17(ప్రభాతవార్త):**

మాస శివరాత్రిని పురస్కరించుకొని పాల్వంచ మండలం, కేశవాపురం–జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో శనివారం ఉదయం ఆలయ ఆవరణలోని యాగశాలలో రుద్రహోమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మేళతాళాలు, వేదమంత్రాల నడుమ అమ్మవారి, స్వామివారి ఉత్సవమూర్తులను దేవాలయం నుంచి యాగశాలకు తీసుకువచ్చి మండపారాధన, గణపతి పూజలు తదితర పూజాక్రియలు నిర్వహించారు. అనంతరం రుద్రహోమం నిర్వహించి చివరగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా పూర్తిచేశారు. ఇట్టి రుద్రహోమంలో ముగ్గురు దంపతులు పాల్గొనగా, కార్యక్రమానంతరం పాల్గొన్న దంపతులకు



అర్చకులు ఆశీర్వచనంతో పాటు శేషవస్త్ర ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, ధర్మకర్తల మండలి సభ్యులు చెవుగాని పాపారావు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దేవస్థానంలో కొనసాగుతాయని దేవస్థాన కార్యనిర్వహణాధికారి పాలక మండలి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం కార్పొరేషన్ 60 డివిజన్ల సమావేశం

**కొత్తగూడెం టౌన్, జనవరి 17(ప్రభాతవార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు సంబంధించిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, డీసీసీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో మైనారిటీలకు తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం మైనారిటీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి కరీం పాషా, జిల్లా మైనారిటీ కార్యదర్శి గౌస్ పాషా, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఇబ్రహీం, నియోజకవర్గ ప్రెసిడెంట్ గౌస్ మొయినుద్దీన్, కొత్తగూడెం టౌన్ మైనారిటీ అధ్యక్షులు ఎండి ఖాజా బక్ష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దావూద్, ఉపాధ్యక్షులు అక్బర్ భాయ్, ప్రధాన కార్యదర్శి ఖమర్, పాల్వంచ మైనారిటీ మండల అధ్యక్షుడు కాజామియా పాల్గొన్నారు. అలాగే సీనియర్ మైనారిటీ నాయకులు అప్సర్ ఖాన్, రహమాన్ ఖలీల్, చుంచుపల్లి వార్డు మెంబర్ ఆఫ్రిన్, 13వ డివిజన్ షబానా, మైనారిటీ యువజన నాయకులు నయీమ్, అల్లాబక్ష్, క్రిస్టియన్ మైనారిటీ నాయకులు సంపత్, విల్సన్, కన్ను తదితరులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# వీకే కోల్ మైన్‌ను సందర్శించిన డైరెక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్స్)కొప్పుల వెంకటేశ్వర్లు

**రుద్రంపూర్, జనవరి 17 (ప్రభాతవార్త):**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ప్రభుత్వ సంస్థ) సమాచార శాఖ, కొత్తగూడెం ఏరియా విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం శనివారం నాడు కొత్తగూడెం ఏరియాలోని వీకే కోల్ మైన్ను డైరెక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా వీకే కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ క్యాస్ట్‌లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను ఆయన పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తికి అవసరమైన మట్టి తొలగింపు పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అలాగే ఓబీ డంపులు, హాలర్ రోడ్‌లపై తగిన భద్రతా నిబంధనలు పాటిస్తూ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వీకే కోల్ మైన్‌లో కోల్ డిస్పాచ్ ఏర్పాట్ల ప్రస్తుత స్థితిని సమీక్షి ంచారు. ఈ సందర్శన సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి, డిస్పాచ్ వివరాలను ఏరియా జీఎం ఎం. షాలేం రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ వీకే కోల్ మైన్ ఎంవి నరసింహారావు, మేనేజర్ రామచంద్ర మురళితో పాటు ఇతర ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీ మహిళకే

- జనరల్ మహిళగా రిజర్వేషన్ ఖరారు
- ఆ ఆరు వార్డులే కీలకం
- ఆశావాహుల ఆశలను గల్లంతు చేసిన రిజర్వేషన్
- ముందే చెప్పిన "వార్త"

మధిర జనవరి 17 ప్రభాతవార్త:




మున్సిపాలిటీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా 121 మున్సిపాలిటీలకు రిజర్వేషన్లను రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రకటించగా, వార్డుల రిజర్వేషన్ను జిల్లా కలెక్టర్ సమక్షంలో మున్సిపల్ కమిషనర్ లు అధికారులు రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో రిజర్వేషన్లను ఖరారు చేశారు. పక్షం రోజుల క్రితం మధిరపీఠంపై మరో మారు మగువేనా? అనే శీర్షికతో ప్రభాతవార్త మధిర మున్సిపల్ చైర్ పర్సన్, రోటేషన్ విధానంపై వార్డుల వారి గా రిజర్వేషన్లపై విశ్లేషణాత్మక కథనాన్ని ప్రచురించింది. శనివారం వెలువడిన రిజర్వేషన్ల ప్రక్రియలో ప్రభాతవార్త చెప్పిన రీతిలో రిజర్వేషన్ మహిళలకు కేటాయించారు. అలాగే వార్డుల వారి రిజర్వేషన్లు కూడా రొటేషన్లు పద్ధతిలో విడుదల కావడం పట్టణంలో "వార్త" నిశిత విశ్లేషణకు మరో మారు అద్దం పట్టేదిగా నిలిచిందనీ చర్చించుకోవడం జరిగింది. మధిర నియోజకవర్గ కేంద్రంగా ఉన్న మున్సిపాలిటీ మరో మారు మహిళకే చైర్ పర్సన్ పదవిని ఖరారు చేయగా, ఊహించని విధంగా జనరల్ మహిళకు చైర్పర్సన్ స్థానాన్ని రిజర్వ్ చేయడంతో ఆశావాహుల ఆశలు గల్లంతయ్యాయి. అధికార పార్టీ కాంగ్రెస్కు సంబంధించి పలువురు ముఖ్య నాయకులు ఓసి సామాజిక వర్గానికి చెందిన కమ్మ రెడ్డి ఆర్యవైశ్య సామాజిక వర్గాలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు ఈ విడత మున్సిపల్ చైర్ పర్సన్ గా తమ అదృష్టాన్ని పరీక్షి ంచుకోవాలని కలలుకన్న వారి ఆశలుగా మిగిలాయి. అలాగే వార్డులకు సంబంధించి కూడా ఊహించని విధంగా రొటేషన్ పద్ధతిలో వార్డులకు రిజర్వేషన్లు ఖరారు కావడం కూడా ప్రధానంగా రాజకీయ పార్టీల నాయకులకు ఆశవాహులకు నిరుత్సాహాన్ని మిగిల్చాయి.

## - జనరల్ మహిళ ఖరారుతో ప్రాధాన్యత

## సంతరించుకున్న 6 వార్డులు

మున్సిపల్ చైర్ పర్సన్ గా జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో 22 వార్డుల్లో ఆరు వార్డుల్లో ఉన్న స్థానాల్లో ప్రాతినిధ్యం వహించే అభ్యర్థులకు చైర్ పర్సన్ గా పోటీలో నిలిచే అవకాశం ఉన్నట్లు చెప్పవచ్చు. ప్రధాన అధికార పార్టీ కాంగ్రెస్ కు సంబంధించి ఆశావాహుల జాబితా చాన్తాడంత ఉండగా ప్రత్యేకించి మడుపల్లి గ్రామంలోని 6వ వార్డు కీలకంగా మారనున్నదని ఊహలు అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. ఇందుకు ప్రధానంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుటుంబానికి పోటీ చేసే అవకాశం లభించనుండడంతో పాటు గెలిచిన తర్వాత చైర్ పర్సన్ గా నియమించే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు అభిప్రాయపడటం ఈ వార్డుకు ప్రత్యేక ప్రాధాన్యత కలిగించేదిగా మారింది. ఆరో వార్డుతోపాటు ఒకటో వార్డు జిలుగుమాడు నాలుగో వార్డు ఇల్లందులపాడు 11 12 వార్డులు మధిర ఎస్సీ కాలనీ 21 వ వార్డు మధిర పట్టణంలోని సిద్దారెడ్డి బజార్ ఆర్ సి ఎం చర్చి ప్రాంతాలలో ఉన్న 21 వ వార్డు లు జనరల్ మహిళా స్థానాలకు రిజర్వ్ చేయబడడంతో ఆశావాహుల జాబితాలో ఉన్న కమ్మ రెడ్డి ఆర్యవైశ్య సామాజిక వర్గాల లోని ముఖ్య నాయకులు వారి సతీమణులు స్థానాల్లో పోటీలో నిలిచి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నట్లు విస్తృత ప్రచారం జోరందుకుంది. కాగా అధికార పార్టీ కి సంబంధించి స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రిజర్వేషన్ ప్రక్రియ మేరకు వార్డుల వారీగా అభ్యర్థుల ఖరారును స్వయంగా నిర్దేశించనున్న నేపథ్యంలో ఇప్పటికే ఆయన నియమించిన ప్రత్యేక సర్వే బృందం ఆయా వార్డుల పరిధిలో ప్రజాధరణ కలిగిన వారి జాబితాను సిద్ధం చేసిన నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల తర్వాత మాత్రమే అభ్యర్థుల ఖరారు ప్రక్రియ జరగనున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ తమ మిత్రపక్షాలుగా ఉన్న తెలుగుదేశం సిపిఐ పార్టీల కు కూడా స్థానాలను కేటాయించాల్సిన పరిస్థితి ఉన్న నేపథ్యంలో ఆయా పార్టీల నాయకులతో పొత్తు సమీకరణాల అనంతరమే పూర్తిస్థాయి అభ్యర్థుల నిర్ణయం జరిగే అవకాశం ఉంది. ఇలా ఉండగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ కూడా ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. జనరల్ మహిళలుగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో దిగనున్న స్థానాల్లో గట్టి పోటీ ఇచ్చేందుకు అభ్యర్థులను ఖరారు చేయడం పరోక్ష సంకేతాలను ఇవ్వడం గమనార్హం.




## - వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలు

మొత్తం వార్డులు 221వ వార్డు - జనరల్ మహి2వ వార్డు - ఎస్టి జనరల్3వ వార్డు - ఎస్సీ జనరల్ 4వ వార్డు - జనరల్ మహి5వ వార్డు - ఎస్సీ మహిళ 6వ వార్డు - జనరల్ మహి7వ వార్డు - జనరల్ 8వ వార్డు - జనరల్ 9వ వార్డు - ఎస్సీ మహిళ 10వ వార్డు - ఎస్సీ జనరల్11వ వార్డు - జనరల్ మహిళ 12వ వార్డు - జనరల్ మహిళ 13వ వార్డు - బీసీ మహి14వ వార్డు - బీసీ జనరల్15వ వార్డు - బీసీ మహిళ 16వ వార్డు - జనరల్ 17వ వార్డు - జనరల్ 18వ వార్డు - జనరల్ 19వ వార్డు - బీసీ జనరల్20వ వార్డు - ఎస్సీ మహిళా21వ వార్డు - జనరల్ మహి22వ వార్డు - ఎస్సీ జనరల్ గా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.




# గోకినేపల్లిలో మచ్చా వీరయ్య-వెలగపూడి కృష్ణమూర్తి 77వ సంస్మరణ సభ

ముదిగొండ ప్రభాతవార్త :



గోకినేపల్లి గ్రామంలో తొలి కమ్యూనిస్టు పార్టీ నాయకులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, అమరులు కామ్రేడ్స్ మచ్చా వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తిల 77వ సంస్మరణ సభను మచ్చా వీరయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మచ్చా వీరయ్య స్తూపం వద్ద నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మచ్చా విద్యాసాగర్ ఇంటి ఆవరణంలో ఆయన అధ్యక్షతన జరిగిన సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు పి. ప్రసాద్, సీపీఐ (ఎంఎల్ మాస్ లైన్) రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, బండి పద్మ, సీనియర్ నాయకులు రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో దాదాపు 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టారని, ఉద్యమంలో సుమారు 4 వేల మంది అమరవీరులు బలిదానాలు చేశారని నాయకులు గుర్తుచేశారు. కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో గోకినేపల్లికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, తెలంగాణ సాయుధ పోరాటంలో మచ్చా వీరయ్య చేసిన త్యాగం మరువలేనిదని పేర్కొన్నారు. ఆయన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలపై పాలకులు నిర్బంధకాండను కొనసాగిస్తున్నారని, ఉద్యమాలపై అణిచివేతకు పాల్పడి అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపిస్తున్నారని నాయకులు విమర్శించారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పుతూ మహిళలు, రైతులు, శ్రామిక వర్గాలపై తీవ్రమైన దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఆకలి, పేదరికం, దరిద్రం ఉన్నంత వరకు కమ్యూనిస్టు పార్టీ అవసరం తప్పదన్నారు. చిన్న దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న దాడులను భారత ప్రధాని ఖండించకపోవడం విచారకరమని తెలిపారు. వెనిజులా, క్యూబా, ఇరాన్, ఇరాక్ వంటి దేశాలపై జరుగుతున్న దాడులను ఖండించారు. మావోయిస్టులను దేశంలో లేకుండా చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న మాటలు కలలే తప్ప నెరవేరవని అన్నారు. కమ్యూనిస్టు పార్టీని దేశంలో లేకుండా చేయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. నింగి నేల ఉన్నంతవరకు ఎర్రజెండా రెపరెపలాడుతూనే ఉంటుందన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం కలలు కన్న మచ్చా వీరయ్య జీవితం ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాల సాధనకు పునరంకితమవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మచ్చా వీరయ్య జీవిత చరిత్రపై ప్రముఖ రచయిత ఎన్. తిర్మల్ రచించిన పుస్తకాన్ని నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, పయ్యావుల ప్రభావతి, టీపీఎఫ్ నాయకులు మోడెం వెంకన్న, జనవిజ్ఞాన వేదిక నాయకులు మచ్చా సూర్యనారాయణ, లక్షి ్మ, రవిచంద్ర, చిర్రా రవి, డి. విజయ్ కుమార్, మచ్చా క్రాంతికార్, సమతా శ్రీధర్, గ్రామ సర్పంచ్ పెరుమాళ్ళపల్లి శ్రీనివాసరావు, మచ్చా వీరయ్య కుటుంబ సభ్యులు, విప్లవ కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు, అభిమానులు, స్థానికులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి

- గొప్ప ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ
- తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏఐకేఎస్

**బోనకల్, ప్రభాతవార్త** : సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈ నెల18న ఖమ్మం నగరంలో 5 లక్షల మందితో నిర్వహించే భిభారీ బహిరంగ సభభికు రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏఐకేఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ బహిరంగ సభకు 40 దేశాల ప్రతినిధులు హాజరవుతారన్నారు. వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన భారత స్వాతంత్రోద్యమంలో అనేక నిషేధాజ్ఞలు ఎదుర్కొన్నామన్నారు. ఎన్నో విజయాలు సాధించి దేశ రాజకీయ చరిత్రలో సీపీఐ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. సీపీఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు ప్రజలు అన్ని వర్గాల వారు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు, బోళ్ల ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర క్రికెట్ జట్టు కెప్టెన్‌గా తమ్మారపు..

బోనకల్. ప్రభాతవార్త:

హైదరాబాదులో మండల పరిధిలోనే గోవిందపుర(లి) గ్రామానికి చెందిన తమ్మారపు నారాయణరావు బెస్ట్ ప్లేయర్ అవార్డును రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి. పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా శనివారం అవార్డు తీసుకుంటున్న నారాయణరావు కు తల్లితండ్రులు. తమ్మారపు వారి కుటుంబ సభ్యులు గోవిందాపురం. ఎల్. గ్రామ. తెలంగాణ రజక సేవా సంఘం రాష్ట్ర



కమిటీ ఖమ్మం జిల్లా కమిట. తమ్మారపు బ్రహ్మయ్య అభినందనలు తెలిపారు.

# కొత్తగూడెం, అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపాలిటీ&కార్పొరేషన్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం,జనవరి,17,ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, అశ్వరావుపేట మున్సిపాలిటీ మరియు ఇల్లందు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తెలిపారు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మరియు నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టినట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు స్పష్టం చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 60 వార్డులున్నాయి. వీటిలో ఎస్టీ 11, ఎస్సీ 12, బీసీ 7, సాధారణ మహిళలు 30 మరియు అన్‌రిజర్వ్ 14 వార్డులు ఉన్నాయి. ఎస్టీ వార్డులు 20, 34, 9, 33, 23, 19, 3, 48, 31, 52, 32 గా ఖరారు అయ్యాయి. వీటిలో మహిళలు 34, 52, 31, 23, 9, జనరల్ వర్గానికి 20, 33, 19, 3, 48, 32 అనుగుణంగా ఉన్నాయి. ఎస్సీ వార్డులు 18, 47, 24, 13, 26, 17, 43, 15, 12, 27, 35, 28; మహిళలు 18, 13, 27, 15, 12, 35, జనరల్ 47, 24, 26, 17, 43, 28 గా ఉన్నాయి. బీసీ వార్డులు 46, 59, 21, 60, 30, 55, 53; మహిళలు 46, 60, 21, జనరల్ 59, 30, 55, 53. సాధారణ మహిళలు 10,5,11,54,36,7,22,4,56,8,41,37,57,2,1,16 అన్‌రిజర్వ్ వార్డులు 5, 6, 14, 25, 29, 38, 39, 40, 42, 44, 45, 49, 50, 58 గా నిర్ణయించబడ్డాయి. అశ్వరావుపేట మున్సిపాలిటీ 22 వార్డులతో ఉంది. ఎస్టీ 3 (12, 14, 9) వార్డులు, వీటిలో మహిళ 12, జనరల్ 14, 9. ఎస్సీ 4 (2, 21, 7, 22), మహిళలు 2, 21, జనరల్ 7, 22. బీసీ 4 (1, 3, 4, 5), మహిళలు 4, 5, జనరల్ 1, 3. సాధారణ మహిళలు 6 (6, 8, 15, 16, 17, 20), అన్‌రిజర్వ్ 5 (10, 11, 13, 18, 19) గా ఖరారు అయ్యాయి. ఇల్లందు మున్సిపాలిటీ 24 వార్డులతో ఉంది. ఎస్టీ 2 (3, 11), మహిళ 11, జనరల్ 3. ఎస్సీ 4 (12, 14, 21, 24), మహిళలు 12, 24, జనరల్ 14, 21. బీసీ 6 (2, 9, 10, 13, 15, 17), మహిళలు 2, 9, 15, జనరల్ 10, 13, 17. సాధారణ మహిళలు 6 (4, 5, 6, 16, 18, 19), అన్‌రిజర్వ్ 6 (1, 7, 8, 20, 22, 23) గా ఖరారు అయ్యాయి. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వివరించారు, ఈ రిజర్వేషన్లు 2011 జనాభా ఆధారంగా, బీసీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు మరియు మార్గదర్శకాలకు అనుగుణంగా ఖరారు చేయబడ్డాయి. లాటరీ ద్వారా ఖరారైన రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వం మరియు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కి నివేదించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సంబంధిత మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది మరియు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పాల్వంచ భజన బృందం అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొనడం

**పాల్వంచ టౌన్, జనవరి 17(ప్రభాతవార్త):**



ఆదర్శ మహిళ ఫౌండర్ కంచర్ల విమల ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం విశ్వ విందు పరిషత్ నిర్వహించిన అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమానికి పాల్వంచ నుంచి కంచర్ల విమల (0145) హరే శ్రీనివాస భజన మండలి ఘనంగా పాల్గొంది. గత పది సంవత్సరాలుగా నిరంతరంగా ఈ భజన బృందానికి దేవస్థానం నుంచి పిలుపు రావడం విశేషం. ఈ సందర్భంగా భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ముగించుకుని భజన బృందం తిరిగి పాల్వంచకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో కంచర్ల విమల, కంచర్ల సర్వేశ్వరరావు, ఇమ్మడిశెట్టి రామానుజన్ (రాము), చల్లా ఇందిరా, కంభంపాటి రామారావు, సుజాత, కొప్పరపు జ్యోతి, ముత్త అబ్బులరావు, వేముల శ్రీనివాస్, వేముల ధనలక్ష్మి ృ తదితరులు పాల్గొన్నారు. అలాగే రవి, చక్రం, సురేష్ భజన బృంద సభ్యులుగా సేవలందించారు. భజన బృంద సభ్యులు ఈ అవకాశాన్ని కల్పించిన దేవస్థానం అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సంప్రదింపు నంబర్లు: 99497 98427, 95022 78417.

# కొమరంభీం పోరాట యోధుడు

- ఆదివాసీల దైవం
- కొత్వాల శ్రీనివాసరావు
- కిన్నెరసానిలో క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

**పాల్వంచ టౌన్,జనవరి 17(ప్రభాతవార్త):**



పాల్వంచ మండలం కిన్నెరసాని పంచాయతీ పరిధిలో ఆదివాసీల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత యోధుడు కొమరంభీం అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. కిన్నెరసాని పంచాయతీలోని రాజపురం గ్రామంలో రాజపురం-కిన్నెరసాని యూత్ ఆధ్వర్యంలో, వజ్జా విద్యాసాగర్ జ్ఞాపకార్థం కొమరంభీం పేరుమీద నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి కొత్వాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాల్వంచ, లక్ష్మీ ృదేవిపల్లి, ఆళ్లపల్లి, ములకలపల్లి మండలాల స్థాయిలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో విజేతలకు నగదు బహుమతులు, విన్నర్-రన్నర్ కప్‌లను ఆయన అందజేశారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ.15,116 సాటివారిగూడెం జట్టు గెలుచుకోగా, రెండో బహుమతి రూ.10,116 కిన్నెరసాని జట్టు దక్కించుకుంది. అదనంగా నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు కూడా కొత్వాల బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ, మండల స్థాయిలోని క్రీడాకారులు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకుని జిల్లా, రాష్ట్రం, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిన్నెరసాని సర్పంచ్ వజ్జా రామకృష్ణ, ఉపసర్పంచ్ వజ్జా ఇంద్రజ, బంజారా సర్పంచ్ మొక్కటి ధనలక్ష్మి, అడ్వకేట్ అంబేద్కర్, కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, కట్టా సోమయ్య, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, దాసం చైతన్యకుమార్, బొర్రా ఉదయ్ కుమార్, మొగిలి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసానిలో ఘనంగా ముగ్గుల పోటీలు

**- మహిళలలో దాగివున్న కళలకు వెలుగు**

**పాల్వంచ టౌన్, జనవరి 17(ప్రభాత వార్త):** సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా కిన్నెరసాని గ్రామ పంచాయతీలో మహిళలలోని దాగివున్న కళాత్మకతను వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వజ్జ రామకృష్ణ, ఉపసర్పంచ్ వజ్జ ఇంద్రజా ఆధ్వర్యంలో కిన్నెరసాని క్రీడా మైదానంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ పోటీలకు స్థానిక యువతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. సంక్రాంతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ముగ్గుల పోటీల ద్వారా మహిళలలోని కళాత్మకతను ప్రోత్సహించడంతో పాటు ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచడమే లక్ష ్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి తాటి రామకు, ద్వితీయ బహుమతి బోనగిరి శ్రీలతకు, తృతీయ బహుమతి బుడగం హేమలతకు అందజేశారు. ఈ బహుమతులను వజ్జ శ్యామ్ దంపతులు స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వజ్జ రామకృష్ణ, ఉపసర్పంచ్ వజ్జ ఇంద్రజాతో పాటు వార్డ్ సభ్యులు పేర్ల కట్ట సోమయ్య, రోజా, వజ్జ విజయ్, తాటి సురేష్, కల్తీ ప్రవీణ్ కుమార్, కోర్సా వినిత, తాటి సాంబలక్ష్మి ృ, శెట్టిపల్లి కళ్యాణి, గుమ్మడి లక్ష్మి ృ, వజ్జ బక్కయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ముగ్గుల పోటీలు మహిళల ప్రతిభకు వేదికగా నిలిచి, గ్రామంలో సంక్రాంతి పండుగ ఆనందాన్ని మరింత పెంచాయి.





# జనవరి 19న జరిగే కార్మిక, కర్షక ఐక్య ప్రదర్శన జయప్రదం చేయండి

**- రేపాకుల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**

**కొత్తగూడెంటౌన్,జనవరి 17 , ప్రభాతవార్త:**



19వ తేదీన కొత్తగూడెం పాతడిపో నుంచి బస్టాండ్ సెంటర్ వరకు జరిగే కార్మిక, కర్షక ఐక్య ప్రదర్శనను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు, శనివారం నాడు జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలను విడనాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు, జనవరి 19వ తేదీన దేశ వ్యాప్తంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ప్రదర్శనలు, సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల దేశంలో పేదరికం పెరుగుతుందని అదే సమయంలో కార్పొరేట్ల సంపద విపరీతంగా పెరిగిపోయిందన్నారు, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని అనేక ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం నూతన విద్యుత్ చట్టం, నూతన విత్తన చట్టాలను తీసుకు వచ్చి రైతులపై పెను భారాలు మోపుతుందన్నారు, కార్పొరేట్ల ప్రయోజనాలు కాపాడటం కోసం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని అన్నారు, అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు దొరకని రోజుల్లో పేదలందరికీ ఉపాధి కల్పించే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందన్నారు, కొత్తగా విబి జి రామ్ జి బిల్లును ప్రతిపక్షాల గొంతు నొక్కి ఏకపక్షంగా ఆమోదించుకుని కొత్త చట్టం తెచ్చారన్నారు, ఈ విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు కార్మికులను, రైతులను, వ్యవసాయ కార్మికులను ఐక్యం చేసి ఆందోళనా, పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు, బి. చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు, నిమ్మల వెంకన్న, బత్తుల వెంకటేశ్వర్లు ,యాసా నరేష్ పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి కళ్యాణం

**ఖమ్మం కల్చరల్, జనవరి 17 ప్రభాతవార్త:**

ఖమ్మం ట్రంక్ రోడ్ లో గల గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో శనివారంశ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. దేవతలు ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా పూలమాలలతో అలంకరించి కళ్యాణ వేదిక ముందు ఉంచారు. ముందుగా విశ్వకేశన పూజ పుణ్యాహవాచనం, మంగళసూత్రధారణ తలంబ్రాలు మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రక్తంగా కళ్యాణ క్రతువు ను కన్నులపండువగా జరిగింది. స్వామి వారు, అమ్మవార్లకు పూలమాలల మార్చిడి ఘట్టంలో అర్చకులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. కళ్యామహోత్సవానికి పలువురు ప్ర ముకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోఆలయ అర్చకులు దాములూరి వీరభద్ర శర్మ దాములూరి



కృష్ణ శర్మ ఈఓ చందూరు రామకోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతి తో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

**- జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ఖమ్మం , జనవరి 17, ప్రభాతవార్త :**

లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇంచార్జి కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సత్తుపల్లి, మధిర, ఏదులాపురం, వైరా, కల్లూరు మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను



తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సెక్షన్ డిటి అన్సారీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తాం

**- కాంగ్రెస్ మంత్రులపై ధ్వజమెత్తిన టిడిపి నాయకులు**

**ఖమ్మం అర్బన్, జనవరి 18(ప్రభాతవార్త):**

రేపు రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రదేశం పార్టీ అన్ని స్థానంలో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుదామని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు కేతినేని హరీష్ వాసిరెడ్డి భాస్కర్ రావు అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాట్లాడుతూ తెలంగాణలో బి ఆర్ ఎస్ ను గద్దె దించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల శ్రమ కృషి ఉందని కాంగ్రెస్ నాయకత్వానికి మొత్తం తెలుసని అన్నారు, ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ఒకరి తర్వాత ఒకరు పార్టీ ఆఫీస్ కి వచ్చి మీ కార్యకర్తల బలంతోనే పార్టీ అధికారంలోకి వచ్చిందని పదేపదే అభినందన తెలిపి మీ కార్యకర్తలకు మా కృషి ఎల్లప్పుడూ ఉంటదని హామీ ఇచ్చి పార్టీ కార్యాలయాన్ని రెగ్యులేజేషన్ చేస్తానని, మార్కెట్ కమిటీలలో నామినేట్ పదవుల్లో మా కార్యకర్తలతో పాటు మీ కార్యకర్తలకు చోటు కల్పించి న్యాయం చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు అతీలేదు గతి లేదు అని అన్నారు, ఖమ్మం జిల్లాలోని రాజకీయ పార్టీల ఆఫీసులను రెగ్యులేజేషన్ చేశారు కానీ టిడిపి మీద అంత



కక్షేమీ ఇప్పటివరకు చేయలేదని అన్నారు, మాట తప్పారని తెలుగు దేశంపార్టీ కార్యకర్తలు ఆక్రోశంతో ఉన్నారని అన్నారు, రేపు జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో మాట తప్పిన కాంగ్రెస్ కు గట్టిగా బుద్ధి చెబుతామని ఇది ఖమ్మం జిల్లా నుండి మొదలవుతుందని మీ గలుపుకు నిద్రపోకుండా శ్రమించిన మేమే మీ ఓటమి కోసమే నిద్రపోకుండా పని చేస్తామని హెచ్చరించారు, రేపు ఖమ్మం పర్యటనకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారు, మీరైనా స్పందించి కొంత చొరవ తీసుకొని పార్టీ ఆఫీసుని రెగ్యులైజేషన్ చేయించాలని కోరుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో కర్నాటి సీతారాములు, జక్కంపూడి రామానుజన, వేమూరు సుబ్బారావు, దొడ్డపనేని నరసింహారావు, కొండ బాల అశోక్, దామాల శివ, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# ఖమ్మంలో జరిగే పిడియస్‌యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- కాంపాటి పృథ్వీ పిడియస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు**

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 17, ప్రభాతవార్త:**

పి డి ఎస్ యు రాష్ట్ర మహాసభలు జనవరి 23,24, 25 తేదీలలో ఖమ్మం పట్టణంలో జరుగుతాయని ఈ మహాసభల విజయవంతానికై రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థులు భారీగా తరలిరావాలని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ విజ్ఞప్తి చేశారు. శనివారం ఖమ్మం పట్టణంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పి డి ఎస్ యు ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాంపాటి పృథ్వీ పాల్గొని మాట్లాడుతూ విద్యా ఒక అంగడి సరుకు గా పేద సామాన్య మధ్యతరగతి ప్రజానీకానికి అందని ద్రాక్ష లాగా మారిందని,భారత రాజ్యాంగం ఇచ్చిన జీవించే హక్కులో భాగంగా అందరికీ సమాన విద్యా, వైద్య అవకాశాలు నీటిమీద రాతలా మారి 2020 నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ఉన్న కాస్త విద్య అవకాశాలను దూరం చేయటానికి పాలకులు కుట్రలను తీవ్రతరం చేస్తున్నారని అన్నారు. హేతువాద భావాలను, ప్రజాస్వామిక విలువలను, సామాజిక చైతన్యాన్ని బూతు పదాలుగా చిత్రీకరిస్తున్నారని, కాలం చెల్లిన మనుధర్మాన్ని దానిలో ఉన్న వికృతమైన విలువలను నేడు మనకు ఆదర్శమంటూ బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాలు విద్యా విధానాన్ని సమూలంగా మార్చి దేశ భవిష్యత్ తరాలకు అత్యంత ప్రమాదకరంగా,తిరోగామి ఆలోచనలకు పునాదిగా మారుతున్న క్రమం లో దీనిపై ఐక్యంగా సమరశీల పోరాటాలను తీవ్రతరం చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు, మెస్ చార్జీలపై ఆధారపడి చదువుతున్న 80 శాతం గా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు నేటి పాలకుల విధానాలు పుండు మీద కారం చల్లిన చందంగా ఉన్నాయని ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర గలిగిన పి.డి.ఎస్.యు. విద్యార్థులలో సామాజిక స్పృహను పెంచడానికి నిరంతర కృషి చేస్తుందని తెలిపారు. జనవరి 23,24,25 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో 23వ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తుందని ఈ మహాసభల విజయవంతానికి సహకరించాలని అన్ని వర్గాల ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. ఈ సమావేశంలో పి డి యస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.లక్ష్మణ్, వెంకటేష్ పి డి యస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ యశ్వంత్,సహాయ కార్యదర్శిలు సాదిక్,శశి, జిల్లా హరిచంద్ర ప్రసాద్ సురేష్,జిల్లా నాయకులు స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.




# ఎరుపెక్కిన ఖమ్మం....

**- సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు ఖమ్మం ముస్తాబు...**

**- ఉత్సవాల్లో పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు**

**- ఖమ్మానికి రానున్న సిపిఐ అగ్ర నాయకులు...**

**- వేలాదిగ తరలిరానున్న ప్రజలు...**

ఖమ్మం టౌన్ ప్రభాత వార్త:




ఖమ్మం నగరం ఎరుపెక్కింది... ఎటువైపు చూసినా ఎర్రని జెండాలు, తోరణాలతో కళకళలాడుతున్నది... నగరవీధులన్నీ భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుల కటౌట్లతో,ఫ్లెక్సీలతో, హోర్డింగులతో నిండిపోయింది.. గత పది రోజుల నుండి సిపిఐ నాయకులు,కార్యకర్తలు చేస్తున్న హంగామాతో శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు కొత్త ఊపు వచ్చింది.. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాల లో భాగంగా పలు కార్యక్రమాలను చేపట్టిన ఆ పార్టీ ముగింపు ఉత్సవాలను ఖమ్మం లో నిర్వహించేందుకు నిర్ణయించి అందుకు తగిన ఏర్పాట్లను చేస్తుంది ..ఈ క్రమంలోనే ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ అండ్ బిజీఎనర్ కళాశాల మైదానంలో ఆదివారం భారీ బహిరంగ సభకు ఏర్పాటు చేశారు.. ఈ సభకు ముందు తెలంగాణ తోపాటు ఆంధ్రప్రదేశ్, కేరళ తాది తర రాష్ట్రాల నుండి వచ్చే కార్యకర్తలు నాయకులతో ఖమ్మం నగర వీధుల్లో భారీ ప్రదర్శనను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు ఆయనతోపాటు ఖమ్మం జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పలువురు మంత్రులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు,సిపిఐ జాతీయ కార్యదర్శి రాజా తోపాటు పలు రాష్ట్రాలకు చెందిన సిపిఐ అగ్ర నాయకులు ఈ సభలో పాల్గొననున్నారు...ఈ శతాబ్ది ఉత్సవాలలో కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలను ఉద్యమాలను ప్రజలకు వివరిస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని . సాంబశివరావు వెల్లడించారు.



## ఆర్అండ్‌బి శాఖ మోనానికి అర్థం ఏమిటి..?

**- కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమా...!**

**- అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?**

**- నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టాలి**

**- సిపిఎం జిల్లా నాయకులు గద్దల శ్రీనివాసరావు డిమాండ్**



**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 17:**

అశ్వాపురం మండల కేంద్రంలో నాలుగు కోట్ల రూపాయలతో చేపట్టిన సైడ్ డ్రైనేజీ,సెంటర్ లైటింగ్,రోడ్డు విస్తరణ పనుల్లో పూర్తిగా నియమ నిబంధనలను పాటించకుండా,నిరక్ష్యప్లూరితమగా,అధికారుల పర్యవేక్షణ కరువై గుత్తేదారు తన ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు అన్నారు.శనివారం అశ్వాపురంలో డ్రైనేజీ నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణంలో నియమ నిబంధనలను విస్మరించారని,ఇప్పుడు నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రహదారి కంటే డ్రైనేజీ లెవల్ ఎత్తు ఎక్కువగా ఉందని,వర్షాకాలంలో రోడ్డు మీద నీళ్లు డ్రైనేజీ లోకి వెళ్ళటం ఏమోకానీ డ్రైనేజీ నీళ్లు మాత్రం రోడ్డుమీదకు మాత్రం ఖచ్చితంగా వచ్చి నిలుస్తాయన్నారు.సగటు మానవుడికి కూడా అర్థమయ్యే ఈ లెవెల్ మరి అధికారులకు, నిర్మిస్తున్న గుత్తేదారుకు ఎందుకు అర్థం కావట్లేదని,ఒకవేళ ఏదో పనిని దులుపుకుపోయే పని చేసి పనిని పూర్తి చేద్దాం అని వారనుకుంటే రేపు రోడ్డుపై నీళ్లు నిలిచి రోడ్లు ధ్వంసమై కోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరు లాగా అవుతుందని,ఈ ప్రజా ధనం దుర్వినియోగమైతే దానికి కారణం ఎవరని ఆయన దుయ్యబట్టారు.ఈ నాణ్యత లేని,నిబంధనలకు లేని నిర్మాణాలపై పత్రికలలో, సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నా కనీసం అధికారులు తనిఖీ లు నిర్వహించకుండా,ఈ నిర్మాణాలను పరిశీలించకుండా ఏమి చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ విషయంపై వ్యాపారస్తుల్లో,గ్రామ ప్రజల్లో అనుమానాలు రేకెత్తాయని ఈ రోజు వాస్తవం కూడా అలాగే ఉందని,అనుమానాలను నివృత్తి చేయాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని,నిబంధనలకు లేని నిర్మాణాన్ని ఆపాలని,ఖచ్చితంగా డ్రైనేజీ లెవల్ కు రోడ్డు ను ఎత్తుకు లేపి నిర్మించాలని,కాదు కూడదు మేము ఇలాగే చేస్తాం అంటే ప్రజలతో,ప్రజాసంఘాలతో,కలిసొచ్చే పార్టీ లతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం అయ్యే ఈ రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకుంటామని,అధికారులు ఇప్పటికైనా సంబంధిత నిర్మాణాలపై సమీక్ష జరిపి చర్యలు తీసుకోవాలని,ఈ నిర్మాణాలపై విజిలెన్స్ కమిటీ లతో ఉన్నత అధికారులు తనిఖీ లు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.




## శత వసంతాల ముగింపు సభను జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు**

**అశ్వాపురం,ప్రభాతవార్త, జనవరి 17:**



భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం పట్టణంలో ఎస్సార్ అండ్ బి.జీ.ఎన్.ఆర్ కాలేజీ మైదానంలో నేడు జరిగే భారీ బహిరంగ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలల నుండి కమ్యూనిస్టు కార్యకర్తలు అభిమానులు అభ్యుదయవాదులు కదిలి రావాలని,భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.

## రైతులకు రైతు భరోసా తక్షణమే జమ చేయాలి

**- పండగ అయిపోయింది పైసలు రాలే**

**- బిఆర్ఎస్ నాయకులు భూక్య చందులాల్**



**ఆశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 17:**

రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో వెంటనే వేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అశ్వాపురం మాజీ ఉపసర్పంచ్ భూక్య చందులాల్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండగ లోపే రైతులకు రైతు భరోసా డబ్బులను అకౌంట్లో జమ చేస్తామని సీఎం చెప్పిన మాటలకే భరోసా లేదా అన్నారు.గత సీజన్లో ఎన్నో వాతావరణ అవాంతరాలను ఎదుర్కొని సేద్యంలో తీవ్ర నష్టాలను చవి చూసిన రైతులు వాటిని అధిగమిస్తూనే రబీ వ్యవసాయానికి సిద్ధమయ్యారన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి పండుగకు ముందు రైతు భరోసా అంశంపై రైతులకు తీపి కబురు తెలపడంతో వారు ఎంతగానో ఆశపడ్డారన్నారు. రైతు భరోసా సహాయం ద్వారా ఎకరాకు రూ. 6 వేలు వస్తే విత్తనాలకు ఇతర ఖర్చులకు ఉపయోగపడతాయన్న రైతు ఆశలకు నీళ్లు జల్లినట్లుందన్నారు. ప్రభుత్వం రైతులకు మేలు చేకూర్చకపోయినా పర్వాలేదు గానీ వారిని ఆశపెట్టి నిరాశకు మాత్రం గురి చెయ్యొద్దని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసాను వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బీటీపీఎస్ సందర్శించిన జెన్కో డైరెక్టర్ (సివిల్) అజయ్

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17:**

మణుగూరు లోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (బీ టీ పీ ఎస్) ను శనివారం జెన్కో సంస్థ డైరెక్టర్ (సివిల్) అజయ్ సందర్శించి పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన బి టి పి ఎస్ లో ఎస్పీఎఫ్ ఆఫీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లాంట్ లోని అన్ని విభాగాల్లో పని చేసే ఉద్యోగులు, ఇంజనీర్లు కార్మికులు అందరూ జెన్కో డైరెక్టర్ అజయ్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న, ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## బీటీపీఎస్‌లో క్వార్టర్లను త్వరగా పూర్తి చేయాలి

**- జెన్కో డైరెక్టర్ అజయ్‌కు టిఎస్‌పిఈయూ 1535 నాయకుల వినతి**



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :**

మణుగూరు భద్రాద్రి పవర్ ప్లాంట్ (బిటిపిఎస్) టౌన్ షిప్ లో నిర్మితమవుతున్న డిపార్ట్మెంట్ క్వార్టర్ల ని త్వరితగతిన పూర్తి చేసి ఉద్యోగులకు కేటాయించాలని టి ఎస్ పి ఈ యు ( తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ )1535 బిటిపిఎస్ రీజినల్ నాయకులు జెన్కో డైరెక్టర్ (సివిల్) అజయ్ ను కోరారు. మణుగూరులోని బిటిపిఎస్ సందర్శనకు శనివారం వచ్చిన ఆయనను టి ఎస్ పి ఈ యు 1535 రీజినల్ అధ్యక్షులు వి. ప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్లు యం. రాజమనోహర్, టి.అనిల్ తదితర నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. టౌన్ షిప్ లోని పాఠశాల భవనం పూర్తి కావస్తుందని చెప్తూ ఈ విద్యా సంవత్సరం జూన్ నుంచి పాఠశాలను తెరవాలని కోరారు. హాస్పటల్ భవనం కూడ పూర్తవుతుందని దీనిని కూడా సాధ్యమైనంత తొందరలో ప్రారంభించాలని పేర్కొన్నారు.టౌన్ షిప్ లో ఎస్బిఐ సేవలు, ఏటీఎం సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. యూనియన్లకు అసోసియేషన్లకు టౌన్ షిప్ ప్రాంగణంలో కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి చేశారు. కార్మిక సమస్యలపై డైరెక్టర్ స్పందిస్తూ ఈ మార్చి నుండి పూర్తయిన క్వార్టర్లను ఉద్యోగులకు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు కే.జాన్ రెడ్డి పి.శేఖర్ బాబు, నాయకులు ఏ.సురేష్,డి. సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**- ఎంపిడివో సంకీర్త్**

**పినపాక,ప్రభాతవార్త, జనవరి 17:**

గ్రామాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని ఎంపిడివో సంకీర్త్ అన్నారు.మండల కేంద్రంలో గరైతు వేదికలో శనివారం మండల పరిధిలోని సర్పంచులతో ప్రత్యేక సమావేశంను ఎంపీడీఓ ఏర్పాటు చేశారు.సమావేశంలో అయన మాట్లాడుతూదేశంలో ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఖర్చు చేసే నిధులకు ఒకవైపు గవర్నర్ సంతకం చేస్తే,మరోవైపు గ్రామస్థాయిలో సర్పంచ్ సంతకం ఉంటుందని అన్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో సర్పంచుల బాధ్యతలు విస్తృతంగా ఉంటాయన్నారు.గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన,సంక్షేమ పథకాల అమలు,పంచాయతీ పాలనలో పారదర్శకత, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సర్పంచులు ముందుండాలని సూచించారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సర్పంచులు సమన్వయంతో పనిచేయాలన్నారు.గ్రామాల అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు,పారిశుధ్యం, వీధిదీపాలు,పచ్చదనం వంటి అంశాల్లో సర్పంచుల పాత్ర కీలకమని ఎంపీడీవో తెలిపారు.గ్రామ సభల నిర్వహణతో ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని,వాటిని కార్యాచరణలో పెట్టాలని సూచించారు.నిధుల వినియోగంలో నియమ నిబంధనలు పాటిస్తూ, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.అనంతరంఎంపీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పంచాయతీ స్థాయిలో సమర్థవంతమైన పాలన ఉంటేనే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు.ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయడంలో సర్పంచులు అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు.సమావేశంలో సర్పంచులు తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను వివరించగా వాటిపై ఎంపీడీవో,ఎంపిఓ స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. సమావేశం గ్రామల అభివృద్ధిపై సర్పంచుల్లో మరింత అవగాహన పెంచినదిగా నిలిచింది. కార్యక్రమంలో ఏపీవో వీరభద్ర స్వామి,ఎంఈఓ నాగయ్య,23 గ్రామ పంచాయతీల సర్పంచులు,కార్యదర్శులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**పినపాక, ప్రభాతవార్త,జనవరి 17:** విద్యార్థుల నుంచి వాహనదారుల వరకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు.మండల పరిధిలని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో జరిగిరోడ్డు భద్రతా అవగాహనా మాసోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భద్రతా నియమాల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని సూచించారు.ఓవర్ లోడు,పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కోసం వ్యాస, డ్రాయింగ్ పోటీలు, ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు.బ్లాక్ స్పాట్స్ గుర్తించి, నివారణ చర్యలు తీసుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రమాదకర మూలమలుపుల వద్ద సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని అయన సూచించారు.కార్యక్రమంలో ఎస్ఐ సురేష్,స్థానిక యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

- 4,5 వార్డుల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య గడపగడప ప్రచారం
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కూడా రాలేదు
- బిఆర్ఎస్‌పై ఎమ్మెల్యే ఘాటు విమర్శ
- బిఆర్ఎస్ నాయకులు ఇంటికి వస్తే అడ్డుకోవాలని ప్రజలకు బహిరంగ సూచన



**ఇల్లందు, జనవరి 17, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపల్ పరిధిలోని 4, 5 వార్డులలో శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎవరైనా ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పదేళ్ళు పాలించిన నాయకులు ఒక్క ఇళ్ళు అయిన మున్సిపాలిటికి తెచ్చారా అని, బిఆర్ఎస్ నాయకులు ఇంటికి వస్తే అడుగమని సూచించారు. వార్డులలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. అనంతరం



తమ ఇండ్ల వద్దకు వచ్చిన ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ నాయకులు కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు యదలపల్లి అనసూయ, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ లు పులిగళ్ల మాధవరావు, సయ్యద్ జానీ పాషా, హరిహర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, నాయకులు జాఫర్, సుదర్శన్ కోరి, పింగళి నరేష్, మేకల శ్యామ్, ఇది గణేష్, గోచికొండ శ్రీదేవి, పడిదల నవీన్, పత్తి రంజిత్, సర్పంచులు పాయం లలిత, పాయం స్వాతి, బానోత్ శారద, వల్లాల మంగమ్మ, మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, కొండూరి నాగేష్, దండుగుల శివ, దాసు, పాయం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

**ఇల్లందు అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త:**



ఇల్లందు ఏరియా జియం వి.కృష్ణయ్య ఆదేశానుసారం శనివారం యస్ ఓ టు జి యం కార్యాలయం నందు ఏరియా సింగరేణి ఉద్యోగులకు సి అండ్ యస్.డి. ట్రైపు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించబడినది. ఈ కౌన్సిలింగ్ లో ఫ్రెష్ ఎలాట్ మెంట్ మరియు చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు ధరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించడమైనది. ఈ సందర్భముగా ఎస్ ఓ టు జీఎం రామస్వామి మాట్లాడుతూ హాజరై అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయ బడతాయని, అలాగే క్వార్టర్ ఎలాట్ మెంట్ కమిటి వారు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా క్వాటర్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా డి.జి.యం.(పర్సనల్) అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ జి.వీరన్నమరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇల్లందు మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

- బానోత్ హరిప్రియ నాయక్

**ఇల్లందు అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త:**





ఇల్లెందు మున్సిపాలిటీ అభివృద్ధికి బీఆర్ఎస్ పాలనలోనే ఘనత దక్కిందని, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో గులాబీ జెండా మళ్లీ ఎగరడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ ధీమాగా పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 11 నుంచి 18 వార్డుల్లో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్‌తో కలిసి విస్తృత ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆమె, గత రెండు సంవత్సరాలుగా పట్టణాన్ని సంక్షోభంలోకి నెట్టిన పాలకులు ఏ ముఖంతో ఓట్లు అడుగుతున్నారని తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులను చూపించి మాత్రమే ఓట్లు అడగాలి. ఆనాడు మేం చేసిన శంకుస్థాపనల శిలాఫలకాలను మార్చి మళ్లీ శంకుస్థాపనలు చేస్తున్నారు తప్ప... ఇల్లందుకు కొత్తగా ఏమి తీసుకొచ్చారు? ఓటర్లు ఒక్కసారి ఆలోచించాలి" అని ఆమె ప్రజలకు గట్టి విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఇల్లెందు మున్సిపాలిటీకి రోడ్లు, నీటి సరఫరా, 100 పడకల ఆసుపత్రి మంజూరీ, పట్టణ ప్రకృతి వనాలు, సంక్షేమ పథకాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ప్రజలకు గుర్తుచేస్తూ... ఈ ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరవేసి, కేసీఆర్, కేటీఆర్, మాజీ మంత్రి అజయ్‌లకు కానుకగా ఇవ్వాలని హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్, సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, పరిచూరి వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ, మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీనివాస్, కడకంచి పద్మ, సంద బిందు, చీమల సుజాత, పాబోలు స్వాతి, నాయకులు గిన్నారపు రాజేష్, రాచపల్లి శ్రీను, చాంద్ పాషా, సర్దార్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లందు పట్టణ అభివృద్ధి కేరాఫ్ అడ్రస్ మడత కుటుంబం

- రూ.150 కోట్లు తెచ్చినా వాడలేని పాలకులు!
- బీసీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం..
- పార్టీలకు అతీతంగా బిసి అభ్యర్థులను గెలిపించుకుంటా ఇల్లందు పునర్నిర్మాణమే ధ్యేయం
- మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్

**ఇల్లందు, జనవరి 17, ప్రభాతవార్త:**



ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధిలో గత పాలకులు చూపిన చిత్తశుద్ధి ప్రస్తుత పాలకుల్లో కరువైందని, నగరాభివృద్ధి కోసం తాము తెచ్చిన నిధులను కూడా ఖర్చు చేయలేని అసమర్థతలో పాలకవర్గం ఉందని మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ఘాటుగా విమర్శించారు. శనివారం ఏక్తా హౌస్‌లో జరిగిన సమావేశంలో ఆయన మున్సిపల్ రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నిధులు ఉన్నాయి.. కానీ అభివృద్ధి ఎక్కి? మడత వెంకట్ గౌడ్ మాట్లాడుతూ, తమ హయాంలో ఇల్లందు రూపురేఖలు మార్చడానికి రూ. 150 కోట్ల భారీ నిధులను సమీకరించామని గుర్తు చేశారు. అయితే, ఆ నిధులను సరైన ప్రణాళికతో వినియోగించుకోవడంలో ప్రస్తుత పాలకులు విఫలమయ్యారని, దీంతో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో పార్టీలతో సంబంధం లేకుండా, అభివృద్ధిని కాంక్షి ంచే బీసీ అభ్యర్థులకు తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు. మహిళల కష్టాలు తీర్చిన "నల్లా విప్లవంమాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ మాట్లాడుతూ, గతంలో మహిళలు తాగునీటి కోసం పడ్డ కష్టాలను తాము రూపుమాపామని పేర్కొన్నారు.

**- ఇంటింటికీ నీరు**

పట్టణంలోని ప్రతి వార్డులో మహిళలు బిందెలతో రోడ్డుపైకి రాకుండా "ఇంటింటికీ నల్లా ద్వారా తాగునీటిని సరఫరా చేశామని చెప్పారు. మళ్ళీ అవకాశం ఇస్తే ప్రజలు మరోసారి ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే, ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేసి ఇల్లందును ఆదర్శ మున్సిపాలిటీగా మారుస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బీసీ గర్జన - 42 రిజర్వేషన్లే లక్ష్యంరాజకీయంగా బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మడత వెంకట్ గౌడ్ ధ్వజమెత్తారు. రాష్ట్రస్థాయిలో బీసీలకు 42 రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తామని, ఇల్లందు ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల గెలుపు కోసం తన సర్వశక్తులూ ఒడ్డుతానని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువతకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ, మున్సిపాలిటీలో కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహిస్తామని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి నిధులు: రూ. 150 కోట్ల నిధుల వినియోగంలో పాలకుల వైఫల్యం. మహిళా సంక్షేమం: తాగునీటి సమస్య పరిష్కారమే మడత కుటుంబం మార్కు పాలన. రాజకీయ వ్యూహం: పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థుల గెలుపే ఏకైక అజెండా.

## నల్గొండలో తెలంగాణ ట్రాన్స్‌కో డిస్కం ఇంటర్ సర్కిల్ వాలీబాల్ టోర్నమెంట్ 2025-26

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు వరుసగా నాలుగోసారి విజేత
- జట్టును ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్ఈ జి.మహేందర్

**కొత్తగూడెం టౌన్, జనవరి 17(ప్రభాతవార్త):** తెలంగాణ ట్రాన్స్‌కో డిస్కం




ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ సర్కిల్ వాలీబాల్ టోర్నమెంట్ 2025-26 నల్గొండలో జనవరి 7 నుంచి 9,2026 వరకు ఘనంగా జరిగింది. ఈ టోర్నమెంట్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు విజేతలుగా నిలిచి క్రీడాభిమానులను ఉత్సాహపరిచింది. విజేతలుగా నిలిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టును జిల్లా ఎస్ఈ జి.మహేందర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, జట్టు వరుసగా నాలుగోసారి టైటిల్‌ను సాధించడం గర్వకారణమని, ఇది ఆటగాళ్ల క్రమశిక్షణ, జట్టు సమన్వయం, నిరంతర సాధనకు నిదర్శనమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డీఈ (టెక్నికల్), సేఫ్టీ ఆఫీసర్ ఇన్.కృష్ణతో పాటు వాలీబాల్ కెప్టెన్ ఆర్.శ్రీనివాసల రాజు, పి.శివ, ఎస్.భాస్కర్, జి. వెంకటేశ్వరరావు, కె.రాంకుమార్, జి.శివాజీ, ఎన్.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదే సందర్భంగా జట్టు సభ్యులైన జి.వెంకటేశ్వర్లు, పి.శివ నేషనల్ స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. ఈ విజయంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా ప్రతిభ మరింత వెలుగులోకి వచ్చిందని అధికారులు అభినందించారు.



# ఖమ్మం నగరంలో నేడు సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపును జయప్రదం చేయండి.

## ఏన్కూరులో సీపీఐ ఆధ్వర్యంలో రెడ్ షర్ట్ కవాతుసీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్.

*ఏన్కూరు,జనవరి 17, ప్రభాత వార్త :*

ఖమ్మం నగరంలో (నేడు) జరిగే సీపీఐ శత వసంతాల ముగింపు సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు.. పెద్ద ఎత్తున తరలివచ్చి భారీ బహిరంగ సభను జయ ప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ అ న్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులో సీపీఐ జనసేవాదల్ మండల సమి తి ఆధ్వర్యంలో రెడ్ షర్ట్ కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన సెం టర్ లో సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ మాట్లాడు తూ...వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన సీపీఐ అని ఆయన కొని యాడారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన భారత స్వాతంత్ర ఉద్యమం లో అనేక నిషేదాజ్ఞలు ఎదుర్కొన్నామన్నారు.ఎన్నో విజయాలు సాధించి దేశ రాజకీయ చరిత్రలో సీపీఐ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని ఆయన పేర్కొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో ఏర్పడి శత వసంతా లు పూర్తి అవుతున్న సందర్భంలో లక్షలాది మందితో జరిగే భారీ బహిరంగ స భను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ దేశంలో జరిగిన ప్రతి చారి త్రాత్మక పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషించిందని..పేద ప్రజల హక్కుల కోసం చట్ట సభల్లో..అనేక సంక్షేమ చట్టాలను అమలు చేయించడం లో కీలక పాత్ర నిర్వహించిందని..దేశ సమైక్యత..సమగ్రత కోసం దేశంలో అనే క అవినీతి..కుంభకోణాలను వెలికి తీసి ప్రజాఆస్తులను కాపాడంలో ముఖ్య పాత్ర పోషించిందని ఆయన అన్నారు.దేశంలో ఏ పార్టీకి లేని గొప్ప చరిత్ర క మ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉందని ఆయన అన్నారు.1925 డిసెంబర్ 26న ఆవిర్భావించిన భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ భారతగడ్డపై వందేళ్లు పూర్తి చేసుకుంటున్నా దాన్ని ..భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొ లుత గర్జించిన ఏకైక పార్టీ సీపీఐ అని ఆయన అన్నారు.సీపీఐ వంద సంవ త్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు..ఉద్యమాలు.. నిర్మించిందని. .దేశ స్వా తంత్ర పోరాటంలో అగ్ర బాగాన నిలిచిందని..తెలంగాణ సాయుధ పోరాటం నడిపి..రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదే అని ఆయన అ న్నారు.భారత దేశానికి సంపూర్ణమైన స్వాతంత్రం కావాలని..ఆ రోజుల్లోనే సీ పీఐ బ్రిటిష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందని ఆయన అన్నారు.ఆ రోజుల్లో సీ పీఐ బ్రిటిష్ ప్రభుత్వం సీపీఐ పై నిషేధం విధించి..సీపీఐ నాయకులు జైలులో అజ్ఞాతవాసాలలో ఉండి కూడా స్వాతంత్ర ఉద్యమాన్ని కొనసాగించిన విష యాన్ని ఆయన గుర్తు చేశారు.తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించడ ములో సీపీఐ కీలకపాత్ర పోషించిందన్నాని ఆయన అన్నారు.ఈ పోరాటంలో 4500 మంది ప్రాణాలు కోల్పోయారని..ఇంత మంది ప్రాణాలు పోల్పోయిన తెలంగాణను నైజాం నవాబు నుండి విముక్తి చేసుకొని భారతదేశంలో విలీ నం చేసుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.దేశ..ప్రపంచ దేశాల నుం డి వచ్చే కమ్యూనిస్టు పార్టీ నాయకులు హాజరవుతార ని ఈ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ దేశంలో పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని..సమాచారపు హక్కు చట్టాన్ని..అటవీహక్కుల చట్టాన్ని తీ సుకురావడంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు.నాటి నుంచి నేటి వరకు అధికారంలో లేకున్నా..నిరంతరం పేద ప్రజల పక్షాన అను నిత్యం పోరాటాల ద్వారా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను మెడలు వంచి దక్కాల్సి న ప్రజా సంక్షేమ పథకాలను అందించడంలో సీపీఐ అగ్ర భాగంలో ఉంటుంద ని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తెప్పల సత్యం,అమరనేని వీరభద్రం,మండల సహాయ కార్యదర్శి బాణోతు రాంబా బు,మండల నాయకులు మాదినేని వెంకన్న,బోగినబోయిన నాగేశ్వరావు, యువజన నాయకులు అమరనేని అరుణ్, సలీం,సైదా,యల్లయ్య,వీర నాగు లు,మహేష్,త దితరులు, పాల్గొన్నారు.







## సిఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, జనవరి 17 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎంకప్ క్రీడా పోటీల సందర్భంగా క్రీడాకారుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన టార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం ప్రారంభించారు. ముందుగా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మండల



నాయకులు కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ క్రీడలు యువతను శారీరకంగా మానసికంగా బలంగా తీర్చిదిద్దుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలు యువకులు క్రీడలవైపు ఆసక్తి చూపించి రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. సీఎం కప్ లాంటి పోటీలు గ్రామీణ ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఈ అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్‌రెడ్డి, ఎంఇఓ కీసరి లక్ష్మి ౖ, సర్పంచ్ పగడాల రమాదేవి, కాంగ్రెస్ నాయకులు రాంబాబు, కక్కిరాల రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ లను సన్మానించిన అజ్మీరా వీరన్న.

*కారేపల్లి. జనవరి 17 ప్రభాతవార్త*

సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్థానిక సర్పంచ్ మెదరి వీరప్రతాప్ ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి వివిధ గ్రామాల సర్పంచ్లు శనివారం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గిరిజన నాయకుడు అజ్మీరా వీరన్న హాజరైనూతనంగా ఎన్నికైన సర్పంచులను. అజ్మీర వీరన్న శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని తెలిపారు. ప్రభుత్వనికి సంబంధించిన పథకాలను పేదలకు చేరే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సర్పంచ్ మేదిరిన వీరప్రతాప్,భాగ్యనగర్ తండ సర్పంచ్ బాణోత్ హిరాలాల్, చిన్నమడెంపల్లి సర్పంచ్ బానోత్ పద్మా రూప్ల నాయక్ , పాత కమలాపురం సర్పంచ్ తేజవత్ బాబురావు , మాజీ ఉపసర్పంచ్ గౌస్,చంద్ర నాయక్, గంగరబోయిన మురళీ ,క్రికెట్ కెప్టెన్లు తెలకలపల్లి శ్రీను,గుగులోత్ రాంబాబు ,నాగి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభకు భారీగా తరలిరండి

### కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగింజల నరసింహారెడ్డి

*కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుము ల రేవంత్ రెడ్డి ఆదివారం ఖమ్మం రూర ల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ సమీపం లోని మైదానంలో నిర్వహిస్తున్న సభకుకామేపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యక ర్తలు, అ బి. వ ా న ్ ల ు , ప్రజలు,ప్రజాప్రతిని ధులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజ యవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి శనివా రం కోరారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనక య్య,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ మేర కు మండలంలో ప్రచారం నిర్వహించారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న కరీంనగర్ ఎస్పీ

*కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:*

హిందుస్థాన్ పెట్రోలియం రిటైర్డ్ అసిస్టెం ట్ మేనేజర్ గుగులోత్ సక్రాం నాయక్(71) విజయవాడలోని ఓ ప్రముఖ హాస్పి టల్ లో గుండెపోటుతో మరణించారు. వారి స్వగ్రామమైన కామేపల్లి మండలం టేకుల తండాలో శనివారం నిర్వహించిన ఆయన అంతిమ యాత్రలో కరీంనగర్ ( పెద్దపల్లి) ఎస్పీ భూక్యరామ్ రెడ్డి పాల్గొని పాడెను మోశారు.కాగా గుగులోతు సక్రమ్ టేకుల తండా గ్రామంలోనే ఉన్నత చదువులు చదివే మంచి ఉద్యోగం పొందిన ప్రథమ వ్యక్తి.వీరు 8 మంది అన్నదమ్ములు.వారి లో ఈయన ఐదవ సంతానం.చిన్ననాటి నుండే చక్కటి క్రమశిక్షణ పెద్దల పట్ల గౌర వం చదువుపై ఆసక్తితో ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగమును సంపా దించి అనేకులకు



ఆదర్శంగా నిలిచచా రు.గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమా లకు తమ వంతుగా ఎన్నో సందర్భాలలో సహాయాన్ని అందించిన దాత.వారి మరణం వారి కుటుంబానికి కాకుండా టేకుల తండా గ్రామంలో ఉన్న ప్రజానీ కానికి దుఃఖ సముద్రంలో ముంచినది. గ్రామస్తులు అందరూ కూడా వారి అంతి మయాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టేకుల తండా,తాళ్ల గూడెం,పింజరమడుగు సర్పంచులు రెడ్డి, సునీత,భాష,మాజీ ఎంపీటీసీ సర్పంచు లు లక్ష్మయ్య,నందా,శంకర్,మంగీలాల్, మాన్సి ంగ్,రాము,ఉపాధ్యాయులు కిషన్, రాజా,హర్జా, హేమ, భావ్ సింగ్, భద్రాజి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్,చిలకల వెంకట నరసయ్య

*కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:*

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్,జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామం కు చెందిన గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్ జోనబోయిన పాపయ్య తండ్రి జోనబోయిన బోధయ్య,ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన బడిగడుగుల చుక్కమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో శనివారం జరిగిన వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య,జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తూరు సింహాద్రి యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కన్న తండ్రి లేని లోటు ఆ కుటుంబానికి తీరని లోటు గా మిగిలిపోతుందని,కన్న తండ్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ కుటుంబమును ఈ స్థాయికి తీసుకుని వచ్చిన వారి స్మృతులు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, విచారం వ్యక్తం చేశారు.ఎలాంటి సహ కారం కావాలన్నా బాధ్యతగా మేము సహకరించగలమని అఖిలభారత యాదవ మహాసభ నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పొదిల భూపతి, బండారు ప్రభాకర్, గ్రామ పెద్దలు కోటిరెడ్డి,బట్ట కోటి, సైదులు, బడుగడుగుల రామయ్య, బడగడుగుల లాలయ్య, చేతుల నాగేశ్వరరావు, కేత బోయిన లక్ష్మయ్య, కేత బోయిన లాలయ్య, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

*వైరారూరల్ జనవరి 17, ప్రభాతవా*

వైరా మండల పరిధిలోని ముసలమడుగు గ్రామంలో గల అంగన్వాడి కేంద్రం లో శనివారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహిoచారు.అంగన్వాడి సూపర్వైజర్ టి సరిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ తడికి మల్ల నాగార్జున,



ఉప సర్పంచ్ కొరివి రాంబాయి చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించినారుఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం లో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు.అంగన్వాడీ కేంద్రంలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డి నాగేశ్వరరావు, అంగన్వాడి టీచర్ లు వి సంపూర్ణ , బి మాధవి ,కే రాధా రుక్మిణి, కే ఆరాధన, స్థానిక స్కూల్ టీచర్లు ఉషారాణి, సుభాషిని , అంగనవాడి ఆయాలు బి కృష్ణకుమారి, వి ధనమ్మ , గ్రామ దీపిక కే కోటమ్మ , గ్రామ నాయకులు సిహెచ్ శ్రీనివాసరావు, జె.కృష్ణ , వి బాబురావు అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వ్

*వైరా టౌన్ జనవరి 17 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వ్ అయింది. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 20 వార్డుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. మున్సిపాలిటీలో అత్యధికంగా ఆరు వార్డులు జనరల్ మహిళలకు రిజర్వేషన్ కావటం విశేషం. నాలుగు వార్డులు



జనరల్ కు, రెండు వార్డులు బీసీ మహిళలకు, మరో రెండు వార్డులు ఎస్సీ మహిళలకు రిజర్వ్ అయ్యాయి. మూడు వార్డులు ఎస్సీ జనరల్ కు, రెండు వార్డులు బీసీ జనరల్ కు, ఒక వార్డు ఎస్టీ జనరల్ కు రిజర్వ్ చేశారు.ఒకటవ వార్డు ఎస్సీ జనరల్, 2వ వార్డు జనరల్ మహిళ, 3వ వార్డు జనరల్, 4వ వార్డ్ ఎస్సీ మహిళ, 5వ వార్డు జనరల్, 6వ వార్డు జనరల్ మహిళ, 7వ వార్డు ఎస్సీ జనరల్, 8వ వార్డు జనరల్, 9వ వార్డు బీసీ జనరల్, 10వ ఎస్సీ జనరల్, 11వ వార్డు జనరల్, 12,13 వార్డుల్లో జనరల్ మహిళ, 14 వ వార్డు ఎస్టీ జనరల్, 15వ వార్డు జనరల్ మహిళ, 16వ వార్డు బీసీ జనరల్, 17 18 వ వార్డులు బీసీ మహిళ, 19వ వార్డు జనరల్ మహిళ, 20వ వార్డు ఎస్సీ మహిళకు రిజర్వ్ అయ్యాయి. మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు విడుదల కావడంతో రాజకీయ పార్టీల్లోని ఆశావహులు పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

## వైభవంగా మిట్టు భూక్య మహారాజ్ జాతర మహోత్సవం

**ఇస్లావత్ కుటుంబం ఆధ్వర్యంలో 15 ఏళ్లుగా జాతర మహోత్సవ వేడుకలు**

**సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు**

**మహోత్సవ వేడుకల విజయవంతంతో ఇస్లావత్ కుటుంబంలో వెల్లివిరిసిన ఆనందం**

**మహారాజు మహిమలు మరువలేనివి వర్కింగ్ కమిటీ సభ్యుల బృందం**

*కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామం లో మిట్టు భుక్య మహారాజ్ ను గిరిజను లు ఆరాధ్య దైవంగా భావిస్తారు.గిరిజన సంప్రదాయాలతో అత్యంత





విశేషమైన ఆరాధ్య దైవంగా భావిస్తారు.ఆయనను స్థానికులు రక్షక దేవుడిగా, న్యాయానికి ప్రతీకగా, భక్తుల కష్టాలను దూరం చేసే మహాశక్తిగా,సంతాన దేవుడిగా అచంచ లమైన విశ్వాసంతో ఆరాధిస్తారు.భక్తి, సేవ,త్యాగ భావనలతో జీవించిన దైవ స్వరూపుడిగా మిట్టు భుక్య మహారాజ్ మహిమలు ప్రజల హృదయాలలో చిర స్థాయిగా నిలిచాయి.మిట్టు భుక్య మహా రాజ్ భగవాన్ వారి ఆలయాన్ని సుమారు 15 సంవత్సరాల క్రితం ఇస్లావత్ కుటుం బ సభ్యుల ఆధ్వర్యంలో నిర్మించడం జరి గింది.అప్పటి నుంచీ ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినం సందర్భంగా జాతర మహోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా,భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ ఏ డాది కూడా మిట్టు భుక్య మహారాజ్ భగ వాన్ వారి జాతర మహోత్సవాన్ని ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వై భవంగా,అపారమైన భక్తి శ్రద్ధలతో నిర్వ హించినట్లు కమిటీ సభ్యులు శనివారం తెలిపారు.ఈ జాతర మహోత్సవంలో ఇ స్లావత్ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,భక్తులు,ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి చింతనలో లీనమై పూజా కార్యక్రమాలను అత్యంత భక్తి భావంతో నిర్వహించారు.కార్యక్రమం శాంతియుత వాతావరణంలో భక్తుల సమక్షంలో విజయవంతంగా ముగిసింద ని కమిటీ వెల్లడించింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన ఇస్లావత్ వర్కింగ్ కమిటీ సభ్యులు భా స్కర్, భగవాన్‌దాస్,వీరన్న బాబు, నాగ న్న, సురేష్, రాంబాబు, శేఖర్‌బాబు, నరేష్ ల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.అలాగే పిల్లల తరఫున హర్షి త్ చేసిన సహకారం ప్రత్యేక ప్రశంసలకు పాత్రమైందని కమిటీ సభ్యులు తెలిపారు.

## పి ఆర్ టి యు డైరీ, క్యాలెండర్ నుఆవిష్కరించిన రాంరెడ్డి గోపాల్ రెడ్డి

*కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:*

పి ఆర్ టి యు ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రూపొం దించిన డైరీ, క్యాలెండర్ లను తెలంగారాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి శనివారం కామేపల్లి మం డలం పాత లింగాలలో ఆవిష్కరించారు. అనంతరం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పీఆర్టీయూ సంఘం అతి పెద్ద ఉపాధ్యాయ సంఘంగా గత 50 సంవత్సరాల నుండి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించటం తో పాటు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయటంలో ఎప్పుడు ముందుంటుందని అన్నారు.పి ఆర్ టి యూ సంఘం ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉండి అనేక సమస్యలను పరిష్కరించిందని తెలిపారు.భవిష్యత్తులో కూడా అలాగే పనిచేసే ప్రభుత్వ విద్యను మరింత ముం దుకు తీసుకుపోయే విధంగా పనిచేయా లని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాస రావు,మండల అధ్యక్షకార్యదర్శులు పి. రాములు, టి.వెంకన్న, రాష్ట్ర జిల్లా నా యకులు ఎన్.వెంకన్న,మురళీధర్ రెడ్డి, నిర్మల జ్యోతి, మాలిక,సత్యనారాయణ, భాస్కర్ రెడ్డి, ఇబ్రహీం, మున్నా, సంతోష్, ధర్మ తదితరులు పాల్గొన్నారు.






## పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

*తల్లాడ, జనవరి 17, ప్రభాతవార్త*

పశువులకు చికిత్స అందించడం కోసం ఏర్పాటు చేసిన శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు



విజ్ఞప్తి చేశారు. శనివారం తల్లాడలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎండి. అనాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ నోరు లేని జీవుల కోసం పశు వైద్య సిబ్బంది గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న శిబిరాల్లో వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా సూడు కట్టని ఎదకు రాని గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స అందజేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, గోపాలమిత్రలు ఐ. పవన్, జి. రమేష్, సిబ్బంది నాగరాజు, చొక్కారావు, ఏడుకొండలు, సూపర్‌వైజర్ శివకృష్ణ పాల్గొన్నారు.

## గాయపడ్డ నాయకుడిని పరామర్శించిన నాయకులు

*తల్లాడ, జనవరి 17, ప్రభాతవార్త*

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, ప్రస్తుతం ఇంటి వద్ద చికిత్స



తీసుకుంటున్న మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన బిజేపి నాయకుడు ఎల్లంకి సుధాకర్‌ను శనివారం నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో బిజేపి నాయకులు ఆపతి వెంకట రామారావు, దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్‌రావు, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, పొన్నం కృష్ణయ్య, పద్మావతి, దొడ్డా చిన్న శ్రీను, మారెళ్ళ దేవేందర్, చీకటి వెంకటేశ్వర్లు, గొర్ల మోహన్‌రెడినడ, పేరసాని నరసింహారావు, చీకటి నాగేశ్వరరావు, బండి శ్రీను, కందుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*తల్లాడ, జనవరి 17, ప్రభాతవార్త*

11కెవి ఇండస్ట్రీయల్ ఫీడర్‌లో విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా నేడు ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 11.00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈఈ రాయల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని అన్ని పరిశ్రమలకు అంతరాయం కలుగుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చపశారు.

# ఖమ్మంలో జరిగే సీపీఐ శతాబ్ది సభను జయప్రదం చేయండి

**పెనుబల్లి, జనవరి 17, ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ భారత దేశం లో ఆవిర్భవించి 100సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఖమ్మం లో నేడు భారీ బహిరంగ సభ జరనున్నదని సభను జయప్రదం చేయడానికి పార్టీ సభ్యులు,కార్యకర్తలు,వామపక్ష అభిమానులు వేలాదిగా తరలి వెళ్లాలని సీపీఐ పెనుబల్లి మండల సమితి పిలుపునిస్తున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత గడ్డ పై సీపీఐ ఆవిర్భవించి 100సంవత్సరాలు పూర్తి చేసుకుందని, పేదల పక్షాన అనేక పోరాటాలు నిర్వహిం చిందని, భూ పోరాటాలు, కార్మిక ఉద్యమాలు, విద్యార్థి, యువజన,మహిళా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. సంపూర్ణ స్వాతంత్రం కావాలని మొట్ట మొదటి పిలుపునిచ్చిన పార్టీ సిపిఐ అని, దేశ ప్రజల పక్షాన అనేక సమస్యల పరిష్కారానికి ముందుండి వ్యూహరచన చేసి పోరాటాలు నిర్మించిన పార్టీ సిపిఐ అని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ పోరాటాల గడ్డ ఖమ్మంలో నేడు జరగనుందని ఈ సభకు దేశ విదేశాల నేతలు హాజరవుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. చారిత్రాత్మక సభకు వేలాదిగా తరలి వెళ్లి జయప్రదం చేయాలని కోరారు.

# వంగా సుబ్బారావుని పరామర్శించిన జాజు

**పెనుబల్లి, జనవరి 17, ప్రభాతవార్త:**

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ శనివారం సత్తుపల్లి నియోజకవర్గ పర్యటనలో భాగంగా వంగ ముత్యాల బంజర్ గ్రామంలో ఇల్లందు మాజీ శాసనసభ సభ్యులు వంగా సుబ్బారావుని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బజ్జూరి వెంకటేశ్వరరావు, వేముల వెంకటేశ్వరరావు, బజ్జూరి నాగేశ్వరరావు, మల్లెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నేడు నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుక

**కల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త:**

యావత్ ప్రపంచానికి తెలుగోడి సత్తా చాటీ చూపిన వ్యక్తి, మన తెలుగు ఆరాధ్య దైవం బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకొని నేడు వర్ధంతి వేడుకలతో పాటు కల్లూరు లోని తెలుగుదేశం పార్టీ దిమ్మ దగ్గర జెండా



ఆవిష్కరణ, అన్నకి నివాళులర్పించడం జరుగుతుందని టిడిపి మండల నాయకులు తెలిపారు. కావున మీ మీ గ్రామాలలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అన్నకి నివాళులర్పించి 9 గంటలకు చెన్నూరు నుంచి కల్లూరుకు ర్యాలీగా బయలుదేరి వచ్చి కల్లూరులో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

# సత్తుపల్లి, ఓసి మహిళ, కల్లూరు, ఎస్టీ జనరల్, చైర్మన్ల రిజర్వేషన్లు ఖరారు..

## - మున్సిపాలిటీల వార్డుల రిజర్వేషన్లు ఖరారు..

**సత్తుపల్లి జనవరి 17 ప్రభాతవార్త :**



సత్తుపల్లి నియోజకవర్గంలో నిమున్సిపాలిటీ చైర్మన్ల రిజర్వేషన్లు, మున్సిపాలిటీలోని వార్డుల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. నియోజకవర్గంలో సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జనరల్ మహిళలకు రిజర్వు కాగా, కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ఎస్టీ జనరల్ కి రిజర్వ్ అయింది. సత్తుపల్లి మున్సిపాలిటీ కి ఇప్పుడు జరిగే ఎన్నిక నాలుగోది కాగా, కల్లూరు మున్సిపాలిటీకి తొలిసారిగా ఎన్నికలు జరుగుతున్నాయి. మున్సిపల్ ఎన్నికల చైర్మన్ రిజర్వేషన్ ప్రభుత్వం నిర్ణయించగా,మున్సిపాలిటీలోని వార్డుల రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్ నిర్ణయించారు. సత్తుపల్లి మున్సిపాలిటీ లోని 23 వార్డులు ఉండగా, ఓటర్లు 28830 మంది ఉన్నారు. ఇందులో మహిళా ఓటర్లు15,195 కాగా పురుష ఓటర్లు13,620 మంది, ఇతరులు 15 మంది ఉన్నారు.

## - సత్తుపల్లి వార్డుల రిజర్వేషన్లు...

మున్సిపాలిటీలో 23 వార్డులు ఉండగా జనరల్ మహిళలకుఏడు కేటాయిం చారు, వాటిలో 2,3,6,7,17, 18, 19, వార్డులు, జనరల్ పురుషులకు ఐదు కేటాయించారు అవి, 1,8,11,14,21, వార్డులు కేటాయించారు. బీసీలకు ఏడు కేటాయించగా, వాటిలో మహిళలకు 12,22,23, వార్డు కేటాయించారు, పురుషులకు 4 ,5 ,15 ,20, వార్డులు కేటాయించారు. ఎస్సీలకు మూడు వార్డులు కేటాయించారు, వాటిలో 12వ



వార్డు మహిళ, 10 16 ఎస్సీ జనరల్ కికేటాయించారు. ఎస్టి జనరల్ కు 9వ వార్డు కేటాయించినట్లు మున్సిపల్ కమిషనర్ కే నరసింహం శనివారం ప్రభాతవార్తకు తెలిపారు.

## - కల్లూరు మున్సిపాలిటీలో రిజర్వేషన్లు....

నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడ్డ కల్లూరు మున్సిపాలిటీకి తొలిసారిగా ఎన్నికలు జరుగుతున్నాయి. చైర్మన్ రిజర్వేషన్ ఎస్టీ జనరల్ కాగా,మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా, 18,866 మంది ఓటర్లు ఉన్నారు. వార్డులు రిజర్వేషన్ ఈవిధంగా ఖరారు అయ్యాయి. జనరల్ కు పదివార్డులు కేటాయించగా, అందులో ఆరు వార్డులు మహిళలకు కేటాయించారు అవి, 1,5,9,13,14,15, వార్డులు కాగా, జనరల్ కు నాలుగు కేటాయించారు అవి 8, 10, 18, 20 ,వార్డులు, ఎస్సీలకు ఐదు వార్డులు కేటాయించగా, అందులో2,3, 16, వార్డులు జనరల్ కాగా, 17 19 వార్డు లుఎస్సీ మహిళలకు కేటాయించారు. బీసీలకు రెండు వార్డులు కేటాయించారు. మహిళలకు 11వ వార్డు బీసీ జనరల్ కు 12 వ వార్డు కేటాయించారు. ఎస్టీలకు మూడు వార్డులు కేటాయించగా మహిళలకు ఆరవ వార్డు, నాలుగు, ఏడు, వార్డులను ఎస్టీ జనరల్ కు కేటాయించారు.

# ఉత్సాహంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ

## - క్రీడలతోనే మానసిక ఉల్లాసం: ఎంపీడీఓ రామారావు

**ములకలపల్లి, జనవరి 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు ములకలపల్లి మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో ఖిసీఎం కప్ 2025ఖి క్రీడా సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల నేపథ్యంలో శనివారం మండల కేంద్రంలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఖిటార్చ్ ర్యాలీఖి నిర్వహించారు. క్రీడా జ్యోతిని చేతబూని విద్యార్థులు, యువత చేసిన నినాదాలతో ములకలపల్లి పురవీధులు మారుమోగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీఓ రామారావు, ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ సీఎం కప్ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ నెల 17 నుంచి ఫిబ్రవరి 14 వరకు వివిధ స్థాయిల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు అధికారులు



తెలిపారు. గ్రామ స్థాయిలో జనవరి 17 నుంచి 22 వరకు. మండల స్థాయిలో జనవరి 28 నుంచి 31 వరకు. నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు. జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు పోటీలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొర్స చంద్రలేఖ,ఎంపీఓ రమేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు, పెద్ద ఎత్తున యువతీ యువకులువిద్యార్థులు పాల్గొన్నారు.




# ఖమ్మంలో నేడు జరిగేసిపిఐ శతజయంతి ఉత్సవాల్లు జయప్రదం చేయండి...

## - భారీ బహిరంగ సభకి సత్తుపల్లి కార్మికులంతా తరలి రండి...

## - ఎఐటియుసి కార్యదర్శి సుధాకర్..

**సత్తుపల్లి జనవరి 17 ప్రభాతవార్త :**



జిల్లా కేంద్రమైన ఖమ్మంలో ఆదివారం నిర్వహించ తలపెట్టిన సిపిఐ శతజయంతి ఉత్సవాలకు కార్మికులు ప్రజలు భారీగా తరలి వచ్చివిజయవంతం చేయాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసి కార్యదర్శి సుధాకర్ పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో జరిగే శతాబ్ది ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఒక ప్రకటనలో పత్రికలకు తెలిపారు.దేశంలో మతోన్మాద, కార్పొరేట్ శక్తుల ఆగడాలను అడ్డుకోగల శక్తి కేవలం ఎర్రజెండాకే ఉందన్న విషయాన్ని ఈ వందేళ్ల చరిత్ర నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మంలో ప్రదర్శించబోయే వేలాది మంది క్రమశిక్షణాయుత రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, విప్లవ గీతాల సాంస్కృతిక ప్రదర్శనలు పీడిత వర్గాల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతాయని సుధాకర్ తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్నికాపాడుకోవడానికి ప్రతి కార్మికుడు ఒక సైనికుడిలా పనిచేసి ఈ సభను సక్సెస్ చేయాలని కోరారు. సత్తుపల్లి ఏరియా లోని అన్ని గనులనుండి డిపార్ట్మెంట్స్ నుండి భారీఎత్తున కార్మికులు,కార్మిక కుటుంబాలు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని సభను జయప్రదం చెయ్యాలని సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధారా భీమయ్య, నరసింహ రావు, ఉపేంద్ర చారి , బుగ్గ సుధాకర్, బాలసుబ్రమణ్యం, నరేందర్, భరత్, శ్రీను ,తిరుపతి, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండా మాత్రమే

**కల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త:** కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు అన్నారు. కల్లూరు లోని మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో శనివారం జరిగిన సమావేశంలో వేము రాంబాబు మాట్లాడుతూ కార్మికులు హక్కులు సంక్షేమం కోసం కమ్యూనిస్టులేనని పేర్కొన్నారు నిరంతరం వారి వెంట ఉంటూ వారికి వేతనాలు సంక్షేమం కోసం జీవోలు పెరుగుదల బీమా తదితర సంక్షేమాల కోసం పోరాటం చేసేది ఎర్రజెండా అని వివరించారు. శ్రమకు తగిన వేతనం లభించేలా దసల వారి ఆందోళనలకు కమ్యూనిస్టు పార్టీలు సిద్ధమవుతున్నాయని అనేక పోరాటాలు చేస్తున్నాయని వారు అన్నారు. పలు రంగాలలో పనిచేస్తున్న వారందరికీ అండగా ఉంటున్నది సిపిఐ, ఏఐటీయూసీ అని అన్నారు. ఆదివారం జరిగే సిపిఐ వందేళ్ళ ముగింపు సభను కార్మికులు, కర్షకులు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు, పలు రంగాలలో పనిచేస్తున్న పాఠశాల స్వీపర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, మున్సిపాలిటీ కార్మికులు, ఒడల కృష్ణమూర్తి, వజేర్మియా, పాగా సత్యవతి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి

## మండల సిపిఎం కార్యదర్శి కే.వి.రామిరెడ్డి పిలుపు!!

*నేలకొండపల్లి, జనవరి 17!!ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, అమర జీవులు మచ్చ వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తి ఆశయాల సాధన కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు, వామపక్ష అభిమానులు ఐక్యంగా ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కే.వి.రామిరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు అమరవీరులు మచ్చ వీరయ్య, వెలగపూడి



కృష్ణమూర్తుల వర్ధంతి వేడుకలను సిపిఎం పార్టీ పట్టణ, మండల కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటానికి పలువురు సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కే.వి.రామిరెడ్డి మాట్లాడుతూ నైజాం పాలనలో వెట్టి చాకిరి నిర్మూలన, దున్నేవాడికే భూమి కావాలని డిమాండ్ చేస్తూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరు కొనసాగిందన్నారు. ఈ పోరాటంలో నాలుగు వేల మందికి పైగా తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించి నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. నైజాం పాలనలో ప్రజలు ఎన్నో కష్టనష్టాలకోర్చి సంపాదించిన సొమ్ములో 50 శాతం పటేల్ పట్వారిలు అడ్డగోలుగా దోచుకు తిన్నారని ఆయన విమర్శించారు. నేడు పాలక ప్రభుత్వాలు అభివృద్ధి మాటున ప్రజల ఆదాయంలో 80 నుండి 100 శాతం సొమ్మును పన్నుల రూపంలో అప్పనంగా దోచుకు తింటున్నారని విమర్శించారు.పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ విధానాలను తిప్పి కొట్టడంతో పాటు ఆర్థిక అంతరాలు లేని సమసమాజ నిర్మాణం కోసం ఉద్యమించడమే అమర జీవులు మచ్చ వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తిలకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోడూరు వెంకటాచారి, రావెళ్ల సుదర్శన్ రావు, కొత్తూరు వెంకటాచారి, కోడూరు రామకృష్ణ, తెల్లమేకల శేషుబాబు, కూచిపూడి శ్రీదేవి, మంకెనపల్లి నరసింహారావు, సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి

*నేలకొండపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:*

గ్రామీణ స్థాయి క్రీడాకారులు జాతీయ స్థాయి వరకు ఎదగాలని అమ్మగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ పొట్ట లక్ష్మి ్మ వెల్లడించారు. శనివారం అమ్మగూడెం గ్రామం నందు నిర్వహించిన షటిల్, వాలీబాల్, క్రికెట్ పోటీలలో విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొట్ట లక్ష్మీ ్మ మాట్లాడుతూ గ్రామీణ క్రీడల వలన యువత మధ్య స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారిని ప్రభుత్వం ప్రోత్సా హించాలని ఆమె చెప్పారు. క్రీడల వలన గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తి వెలుగులోకి వస్తుందన్నారు. యువత చెడు మార్గాలను వదిలేసి సమాజ సేవ వైపు పయనించాలని చెప్పారు. క్రీడల నిర్వహాకులను ఆమె ప్రత్యేకంగా అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో అమ్మగూడెం గ్రామ ఉపసర్పంచ్ వాసంశెట్టి వేణు, వార్డు సభ్యులు అడపాల వెంకటేశ్వర్లు. కొత్తా వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పొట్ట చంద్రశేఖర్, వాసంశెట్టి రవి, శంకరరావు, పసుపులేటి నరసింహారావు, సుంకర నరసింహారావు, సాయి, చింటూ, వాసంశెట్టి ఆజయ్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# యువతకు వాలీబాల్ కిట్టు అందజేసిన ముచ్చర్ల సర్పంచ్ లూసి

*కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:*





కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్జాటోత్ జాయ్ లూసి స్థానిక బీసీ కాలనీయువతకు వాలీబాల్ కిట్టును శనివారం అందజేశారు.అదే విధంగా గ్రామంలోనెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరిం చారు.పైపులైన్ లీకేజీ మర్మతు పనులను పూర్తి చేసి నీటి సమస్యను పరిష్కరించా రు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తూము వెంకటేశ్వర్లు,బత్తుల కోటేశ్వ రావు, చల్లా కాంతారావు, నాగేశ ్వరావు,వెంకట్రా వు పాల్గొన్నారు.

# సీయం కప్ క్రీడల్లో అధిక సంఖ్యలో పాల్గొనండి.

## ఏన్కూరు మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి.

*ఏన్కూరు, జనవరి 27, ప్రభాతవార్త :*

సీఎం కప్ క్రీడల్లో విద్యార్థులు..యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఏ న్కూరు మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి కోరారు.మండల కేంద్రమైన ఏ నుకూరులోని మండలంలోని క్లస్టర్ కోఆర్డినేటర్స్ లుగా నియమించబడిన



పి జికల్ డైరెక్టర్ల్ మరియు పి.ఇ.టి.లతో మధ్యాహ్నం ఎం.ఆర్.సి.భవనము నం దు సీయం కప్ ఆటల పోటీల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని మండల వి ద్యా శాఖ అధికారి నాగిరెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లా డుతూ.. గ్రామ స్దాయిలో విస్తృత ప్రచారం చేసి రిజిస్ట్రేషన్ లను పెంచాలని.. క్లస్టర్ లోని గ్రామాల వారిగా ఏఏ తేదీల్లో క్రీడలు నిర్వహించనున్నారో యాక్షన్ ప్లాన్ ను గ్రామ పంచాయితీ కార్యదర్శులతో సంప్రదించి తయారు చేస్తున్నా మని ఆయన తెలిపారు.అధిక సంఖ్యలో విద్యార్థులు..యువజనులు పాల్గొ ని క్రీడ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సమా వేశంలో మండల స్కూల్ గేమ్స్ పెడరేషన్ కార్యదర్శి జి.వీరయ్య,పిడి..పియి టిలు పి.నర్స య్య, రమేష్,శోబన్,శారద, తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఐక్యవేదిక ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులుగా ధరావత్ బాలకృష్ణ నాయక్

*కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:*

లంబాడీల ఐక్యవేదిక ( లైవ్) ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులుగా కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామానికి చెందిధరావత్ బాలకృష్ణ శనివారం నియమి తులయ్యారు.తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ అధ్యక్షులుగా



నియమించి నందుకు బాలకృష్ణ లంబాడీల ఐక్యవేదిరాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్,రాష్ట్ర కో ర్డినేటర్ రమేష్ జాద వ్,లైవ్ మెంబర్స్ కి బాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.ఐక్య వేదిక అభివృద్ధికి, సభ్యు ల సమస్యల పరిష్కారానికి, లంబాడీల అభ్యున్నతికి,తండాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా బాలకృష్ణ తెలిపారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.





# గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం

*కూసుమంచి, జనవరి 17 (ప్రభాతవార్త) :*

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగే శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నారీ విజయలక్ష్మి ్మ అన్నారు. కూసుమంచిలో గిరిజన బాలుర హాస్టల్ నందు గిరిజన సంక్షేమ శాఖ, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో శనివారం వసతి గృహ



సంక్షేమ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా డిప్యూటీ డైరెక్టర్ నారీ విజయలక్ష్మి ్మ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహాలలో నిర్వహించాల్సి న రికార్డుల ప్రాముఖ్యత, నిబంధనల ప్రకారం నిర్వహణ విధానం, పర్యవేక్షణ అంశాలపై విస్తృతంగా అవగాహన కలిగి ఉండాలని,త్వరలో జరిగే 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా, సక్రమంగా అమలు చేయాలని, భోజన నాణ్యత, పోషక విలువలు తప్పనిసరిగా పాటించాలన్నారు. తదనంతరం రికార్డుల నిర్వహణపై నిపుణులచే శిక్షణ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏటీడీవో సత్యవతి, వైరా ఐటీడీవో ఏసీఎంఓ స్థానిక వసతి గృహ సంక్షేమ అధికారి కే తిరుపతిరావు,గిరిజన సంక్షేమ శాఖకు చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న కరీంనగర్ ఎస్పీ

*కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:*

హిందుస్థాన్ పెట్రోలియం రిటైర్డ్ అసిస్టెం ట్ మేనేజర్ గుగులోత్ సక్రాం నాయక్(71) విజయవాడలోని ఓ ప్రముఖ హాస్పి టల్ లో గుండెపోటుతో మరణించారు. వారి స్వగ్రామమైన కామేపల్లి మండలం టేకుల తండాలో శనివారం నిర్వహించిన ఆయన అంతిమ యాత్రలో కరీంనగర్ ( పెద్దపల్లి) ఎస్పీ భూక్యరామ్ రెడ్డి పాల్గొని పాడెను మోశారు.కాగా గుగులోతు సక్రమ్ టేకుల తండా గ్రామంలోనే ఉన్నత చదువులు చదివే మంచి ఉద్యోగం పొందిన ప్రథమ వ్యక్తి.వీరు 8 మంది అన్నదమ్ములు.వారి లో ఈయన ఐదవ సంతానం.చిన్ననాటి నుండే చక్కటి క్రమశిక్షణ పెద్దల పట్ల గౌర వం చదువుపై ఆసక్తితో ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగమును సంపా దించి అనేకులకు ఆదర్శంగా నిలిచచా రు.గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమా లకు తమ వంతుగా ఎన్నో సందర్భాలలో సహాయాన్ని అందించిన దాత.వారి మరణం వారి కుటుంబానికి కాకుండా టేకుల తండా గ్రామంలో ఉన్న ప్రజానీ కానికి దుఃఖ సముద్రంలో ముంచినది. గ్రామస్తులు అందరూ కూడా వారి అంతి మయాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టేకుల తండా,తాళ్ల గూడెం,పింజరమడుగు సర్పంచులు రెడ్డి, సునీత,భాష,మాజీ ఎంపీటీసీ సర్పంచు లు లక్ష ్మయ్య,నందా,శంకర్,మంగీలాల్, మాన్సి ంగ్,రాము,ఉపాధ్యాయులు కిషన్, రాజా,హర్జా, హేమ, భావ్ సింగ్, భద్రాజి, బాలాజీ పాల్గొన్నారు.



# పోరాట పంథా మార్పు అనివార్యం

**కార్మిక, కర్షక ఫలాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమే..!**

**మీట్ ద ప్రెస్‌లో కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**




ఖమ్మం, జనవరి 17, ప్రభాతవార్త :

కమ్యూనిస్టుల ఐక్యత అవశ్యమని , ప్రజల్లో మరింత చైతన్యం కోసం కమ్యూనిస్టులుగా కృషి చేస్తున్నామని,సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఖమ్మం వేదికగా జరుపుకోవడం చారిత్రక ఘట్టమని కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమినేని సాంబశివరావు అన్నారు.సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు సాంబశివరావు సమాధానమిచ్చారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని, శాసనసభలోనూ ఈ అంశంపై పోరాడుతానని కూనంనేని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు పంజరంలో చిలికల లాంటి వారని కూనంనేని అభివర్ణించారు. వార్తలు రాసే విషయంలో జర్నలిస్టులు అనేక ఒత్తిడులకు లోబడి పనిచేయాల్సి వస్తోందన్నారు. జర్నలిస్టుల్లో అనేక మంది దుర్భర జీవితాలు అనుభవిస్తున్న దృష్ట్యా వారిని ఆదుకోవాల్సిన అవసరం పాలకులపై ఉందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు హాజరవుతున్న ముఖ్యమంత్రి దృష్టికి ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను తీసుకువెళ్తానని, శాసనసభలోనూ ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని తెలిపారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్లకు సంబంధించిన జీవో నెంబర్ 252 సవరింపు అంశాన్ని ప్రెస్ అకాడమీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని, కార్మిక కర్షకులు ప్రస్తుతం అనుభవిస్తున్న అనేక ఫలాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమే అన్నారు. అటవీ సంపదను, ప్రజల శ్రమను దోచుకునేవారు దేశభక్తులుగా చెలామణి అవుతున్నారని, హక్కుల కోసం పోరాటాలు చేసేవారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటాలు చేసేవారిని అణచివేసేవారు చట్టసభల్లో ఉన్నారని అంతిమంగా నేర ప్రవృత్తి కలిగినవారు, దోపిడీ చేసేవారు, డబ్బులు సంపాదించుకునేవారు దేశభక్తులుగా సమాజంలో స్థానం సంపాదించుకుంటున్నారని ధ్వజమెత్తారు. కాళోజీ చెప్పినట్లు ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక లాగా.. ఒక్క కమ్యూనిస్టు లక్షల కోట్ల మెదళ్లకు మేథ అన్నారు. కమ్యూనిస్టుల విధానాలు, సిద్ధాంతాలు, త్యాగాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లాల్సన్నారు.

**సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు: బాగం హేమంతరావు**

సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో భారీ ఏర్పాట్లు చేశామని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. భారీ బహిరంగ సభతో పాటు ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. సభకు రెండు రాష్ట్రాల తో పాటు ఇతర దేశాలకు చెందిన ప్రతినిధులు కూడా హాజరవుతున్నారని చెప్పారు. అన్ని రాష్ట్రాల్లో శతాబ్ది ఉత్సవాలు జరుపుకున్నామని, ముగింపు వేడుకలు మాత్రం ఖమ్మంలో జరుపుతున్నామని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు, ఉద్యమాలు ప్రజలకు వివరించి ముందుకు సాగనున్నామన్నారు. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి సౌహార్ద సందేశం ఇస్తారని వెల్లడించారు..

**వేడుకల్లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉంది: దండి సురేశ్..**

శతాబ్ది ఉత్సవాల్లో ఖమ్మం జిల్లా కార్యదర్శిగా తాను పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేసుకుని ముందుకుసాగుతామని ఖమ్మం జిల్లా సీపీఐ కార్యదర్శి దండి సురేశ్ అన్నారు. ఉద్యమాలకు ఊపిరిపోదిన ఖమ్మంలో ఈ వేడుక నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ ప్రతిష్టను మరింత పెంచుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు దువ్వా సాగర్, సహాయ కార్యదర్శి కూరాకుల గోపీ, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాజేంద్రమూర్తి, తదితరులు పాల్గొన్నారు



## నేడు ఖమ్మంకు సీఎం రేవంత్‌రెడ్డి రాక

**రూ. 362 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**సిపిఐ దశాబ్ది ఉత్సవాలకు హాజరుకానున్న సీఎం**

**సీఎం వెంట పలువురు మంత్రుల రాక**

**సీఎం పర్యటనకు భారీ భద్రత ఏర్పాట్లు**

ఖమ్మం జనవరి 17, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత ఉమ్మడి ఖమ్మం జిల్లాల పర్యటనలో భాగంగా నేడు ఖమ్మం పర్యటనకు రానున్నారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.ఈ పర్యటనలో భాగంగా మొత్తం రూ. 362 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

మద్దులపల్లిలో జేఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపన, నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం చేయడంతో పాటు.. మున్నేరుపాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులను సీఎం ప్రారంభిస్తారు. అదేవిధంగా మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ ను ప్రారంభిస్తారు. అలాగే కూసుమంచిలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, తదితరులు . ఇదే వేదికగా రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల సన్నద్ధతపై ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తలతో సీఎం దిశానిర్దేశం చేసే అవకాశాలు ఉన్నాయి. నేటి ఉదయం 11 గంటలకు కోదాడ క్రాస్ రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. ఈ సభకు పోలీసులు వారి భద్రత ఏర్పాట్లు చేశారు. సాయంత్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరగనున్న సిపిఐ దశాబ్ది ఉత్సవాల బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు. సిపిఐ పార్టీ ఈ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేశారు. వందేళ్ల సిపిఐ వేడుకల సందర్భంగా ఖమ్మం నగరంలో సిపిఐ తోరణాలతో పెద్ద ఎత్తున అలంకరించారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్లు, జండాలతో నింపేశారు. సీఎం పర్యటన నేపథ్యంలో భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.

# ఉత్కంఠకు తెర...!

**ఆశావహులకు శుభవార్త...**

**కొత్తగూడెం మేయర్ స్థానం ఎస్టి జనరల్ కు ఖరారు...**

**అందరి దృష్టి పుర పోరుపైనే**

**డివిజన్ల వారీగా రిజర్వేషన్లు ఖరారు**

**ఎన్నికలకు సిద్ధమవుతున్న రాజకీయ పార్టీలు**

కొత్తగూడెం, జనవరి 17 ప్రభాతవార్త:

ఇన్ని రోజులుగా పంచాయతీ ఎన్నికల్లో బిజీ బిజీ అయిన అన్ని రాజకీయ పార్టీల చూపు ఇప్పుడు కార్పొరేషన్ ఎన్నికలపై పడింది. రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నగారా మోగించటంతో ఆశావహుల్లో సరికొత్త ఆశలు చిగురించాయి. ఈ మేరకు మేయర్లు/మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్లు ఖరారు చేయడంతో పాటు కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్లను కూడా ఖరారు చేసింది దీంతో అన్ని రాజకీయ పార్టీల్లో సరికొత్త ఆశలు చిగురించాయి ఆశావహులు బరిలో నిలిచేందుకు ప్రయత్నాలను ముంబరం చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లో ఉండగా అన్ని డివిజన్లకు జనరల్ మహిళలు ఎస్టీ జనరల్ ఎస్టీ మహిళలు ఎస్సీ జనరల్ ఎస్సీ మహిళలు ఈ విధంగా రిజర్వేషన్లు ఖరారు చేయడంతో అన్ని పార్టీలు గెలుపు గుర్రాల కోసం పరుగులు పెడుతున్నాయి.

**కొత్తగూడెం స్థానం ఎస్టి జనరల్ ఖరారు...**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ స్థానం ఎస్టీ కి ఖరారు చేస్తూ రాష్ట్రాయ ఎన్నికల సంఘం శనివారం ఉత్తరులు జారీ చేయడంతో అన్ని పార్టీలు ఎలాగైనా కార్పొరేషన్ పీఠాన్ని అధిష్టించేదుకు ప్రయత్నాలు ఇప్పటికే ముమ్మరం చేసాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, టీఆర్ఎస్, సిపిఐ లతోపాటు బిజెపి కచ్చితంగా తమ అభ్యర్థులను బరిలో నిలిపేందుకు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. అధికారంలో ఉన్న పార్టీ తమ అభ్యర్థి మే ఏ స్థానాన్ని కైవసం చేసుకోవాలని ప్రయత్నం చేస్తుంటే మిగిలిన పార్టీలు కచ్చితంగా తమకే మేయర్ స్థానం రావాలంటూ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.

**అందరి దృష్టి పురపోరు పైనే**

పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తి కావడంతో ఇక అన్ని రాజకీయ పార్టీల దృష్టి పూరపోరుపై పడింది మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కచ్చితంగా ఎక్కువ డివిజన్లను కైవసం చేసుకొని ఏ ఏ స్థానంలో అధిష్టించాలని ఎవరిని నిలబెడితే బాగుంటుందో ఆ అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పడినట్లు తెలుస్తోంది అదేవిధంగా డివిజన్లో వారీగా కూడా రిజర్వేషన్లు ఖరారు కావడంతో అన్ని పార్టీలు అంగ బలం, ధనబలం పేరు పలుకుబడి ఉన్న అభ్యర్థులను ఎంపిక చేయడంతో పాటు గతంలో పనిచేసిన మాజీలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికల్లో చూసిన చేదు అనుభవాలు మరల ఈ ఎన్నికల్లో పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రజల మెప్పును కోరుకునేలా మాటతీరు మార్చనున్నట్లు. ఈ అభ్యర్థులు నిలబడితే తమ పార్టీ అఖండ మెజార్టీని సాధిస్తుందో అలాంటి వారిని ఏరి కోరి ఎంపిక చేసేలా ఆయా పార్టీల పెద్దలు ఇప్పటికే చర్చలు జరుపుకున్నట్లు అవకతమవుతోంది.

**ఈసారి పొత్తులు పొసగేనా...!**

పంచాయతీ ఎన్నికల్లో కొన్ని పార్టీలు పొత్తులుగా మారి పోటీపడి గెలుపు సాధించాయి మరికొన్నిచోట్ల అధికార పార్టీ సింగల్ గా పోటీ చేసింది. కొన్ని పంచాయితీల్లో ప్రతిపక్షాలు, వామపక్షాలు అన్ని పొత్తులుగా నిలబడి ఒక పార్టీకే మద్దతు ఇచ్చాయి అయితే కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా పొత్తులు ఇలానే కొనసాగేలా ఉన్నాయా లేక ఎవరికి వారే తమ తమ బలా బాలను ప్రదర్శించేందుకు బరిలో సింగిల్ గా పోటీ చేయనున్నారా అని పలువురు చర్చించుకుంటున్నారు.

**కొత్తగూడెం కార్పొరేషన్ లోన్ డివిజన్ల వివరాలు**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. జనరల్: 6, 14, 25, 29, 38, 39,40,42,44,45,49,50,51,58 డివిజన్లుజనరల్ మహిళలు: 1, 2, 4, 5, 7, 8, 10, 11, 16, 22, 36, 37, 41, 54, 56,57 డివిజన్లుఎస్టి జనరల్: 3,19,20, 32,33,48 డివిజన్లుఎస్టీ మహిళలు: 9,23,31,34,52 డివిజన్లు ఎస్సీ జనరల్:17, 24, 26, 28,43 డివిజన్లుఎస్సీ మహిళలు: 10, 11, 15, 18, 27, 35 డివిజన్లు